ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phone Editorial — 74603
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందారేటు

	ఏజంటు ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విమానం ద్వారా రు.
సంవత్సరానికి	30.60	30.00	38.00
అర సంవత్సరానికి	15.30	16.00	20.00
మూడు నెలలకు	7.65	8.50	10.50
ఒక నెలకు	2.55	—	—

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

డిస్ప్లేయిట్ 99 అంగుళాలకు కాలం అంగుళానికి	రు.	1 00
కంట్రాక్టు 100 అంగు. 12 నెలలకు	"	3 00
కంపెనీ, బండరు, కోర్టు నోటీసులు	"	6 00
కంపెనీ అడ్వర్టైస్మెంట్లు	"	4 00

అడ్వర్టయిజ్‌మెంటు మేనేజరు ఆంధ్రభూమి సికింద్రాబాద్ (ఆం ప్ర) — వివరాలకు

11 0988

సంపుటి 5 : సంచిక 27 * సికిందరాబాద్ 28-10-1964 బుధవారం * 6 పేజీలు 7 పైసలు

మౌలికమైన వినియోగ వస్తువులు ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి

సామాన్య పౌరుని అవసరాలు తీర్చడానికి ప్రధాని ప్రతిపాదన

నాలుగవ ప్రణాళికపై ప్లానింగ్ కమిషన్ నివేదికకు జాతీయాభివృద్ధి మండలి ఆమోదం

న్యూఢిల్లీ అక్టోబర్ 27 (పి టి ఐ)

నాలుగవ పంచవర్ష ప్రణాళిక పెట్టుబడి లక్ష్యాలు, ప్రణాళికాకాలంలో అనుసరించవలసిన విధానాలు గురించి ప్లానింగ్ కమిషన్ చేసిన ప్రతిపాదనలను జాతీయాభివృద్ధి మండలి నేడు స్థూలంగా ఆమోదించింది

నాలుగవ ప్రణాళిక పెట్టుబడి 22 వేల కోట్లు 25 వేల కోట్లు మధ్య వుండాలని, 1961-71 మధ్య కాలంలో యేటా 6.5 శాతం వంతున ఉత్పత్తిని పెంచాలని ప్లానింగ్ కమిషన్ అంచనా వేయడం జరిగింది.

వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు జాతీయాభివృద్ధి మండలిలో సభ్యులు ప్రణాళికపై నేడు జరిగిన చర్చలో నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మధ్యప్రదేశ్ ఆర్థికమంత్రి పాల్గొన్నారు. చర్చ రేపు కొనసాగుతుంది.

ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షులు శ్రీ టి టి కృష్ణమాచారి ప్రభృతులు సమావేశంలో ప్రసంగించారు

ప్రధాని నెహ్రూ ప్రారంభోపన్యాసంలో నేడొక ముఖ్యమైన సూచన చేసారు. నిత్యజీవితావసరాలైన వస్త్రాలు, చక్కెర, మందులు మొదలైన వస్తువుల పరిశ్రమలను ప్రభుత్వ రంగం కిందకు తీసుకోవాలని ఆయన కోరారు

ముఖ్యమంత్రులు లేదా వారి ప్రతినిధులతో కలుగు ఉపసంఘాలను నియమించాలని ప్రధాని కాలించిన సూచనను జాతీయాభివృద్ధి మండలి ఆమోదించింది

(1) సాధనసంపత్తి (2) వ్యవసాయం (3) పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, రవాణా (4) సాంఘిక సంక్షేమం వ్యవహారాలు అనే నాలుగు అంశాలకు విడివిడిగా ఉపసంఘాలను నియమించాలని ఆయన సూచించారు ఉపసంఘాల సభ్యులను నియమించే విషయమై రేపు నిర్ణయం జరుగుతుంది.

సాధన సంపత్తి వ్యవహారాలను పరిశీలించే ఉపసంఘం పెట్టుబడిని గురించి, ఏయే కార్యక్రమాలకు ఎంత ప్రాధాన్యం ఇవ్వాలనే విషయంగురించి చర్చలను సూచించవచ్చు

నాలుగవ పంచవర్ష ప్రణాళికకు వనరులను చేకూర్చుకునే విషయాన్ని కేంద్ర రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధమైన లావాదేవీలను గురించి మండలి చర్చించింది

మరోసారి సమావేశం

నాలుగవ పంచవర్ష ప్రణాళికలో ఏ కార్యక్రమాలకు ఎంతెంత కేటాయింపులుండాలన్న అంశాన్ని పరిశీలించేందుకు జాతీయాభివృద్ధి మండలి మరోసారి ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించారు కేంద్ర రాష్ట్రాల మధ్య లావాదేవీలలో కలిగిన సవరణలు తగవనీ మూర్వులకు అవకాశం ఉండాలని పలువురు ముఖ్యమంత్రులు సూచించారు

రాష్ట్రాలు ఆర్థికంగా వనరులను చేకూర్చాలని ప్రధాని, ఆర్థిక మంత్రి ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడుకూడా సూచించారు

కేటాయింపులపై ప్లానింగ్ కమిషన్ ప్రాథమిక మెమొరాండంలో పేర్కొన్న మొత్తాలను ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి రవాణా పరిశ్రమలకు సంబంధించి పెంచాలని కొందరు ముఖ్యమంత్రులు కోరారు ఉత్పత్తికిగాను ఇవి ముఖ్యమైన అంశాలని వారు వాదించారు సంఘ సంక్షేమ వ్యవహారాలకు కేటాయింపును కొంత తగ్గించి పరిశ్రమలకు ఇరిగేషన్ మొదలైన రంగాలకు ఎక్కువ మొత్తం అవసరమని ఒకరిద్దరు సూచించారు

కేటాయింపులను గురించి మండలి వివరంగా చర్చించలేదు ఆ వ్యవహారాన్ని ఉప సంఘాలకు వదలివేయాలని నిర్ణయించారు

ఉపసంఘాలు నాలుగవ ప్రతిపాదనలు జాతీయాభివృద్ధి మండలి వ్యాఖ్యలు ప్రాతిపదికగా ప్రణాళిక రచనలో తర్వాత ఘట్టం ప్రారంభమౌతుంది ప్రణాళిక ముసాయిదా స్వరూపం 1966 సంవత్సరం జూన్ జూలై ప్రాంతానికి సిద్ధపడవచ్చు

మండలి పరిశీలించిన మెమొరాండం ప్రకారం, ప్రభుత్వరంగంలో వినియోగ వస్తువులకుగాను 150 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం జరుగుతుంది ఈ వస్తువులు ఇంకా వివరంగా రూపొందించవలసి ఉంటుందని అధికార వర్గాలవారు అంటున్నారు

మన లక్ష్యం సోషలిజమైనందున ప్రభుత్వరంగం ఇంకా వివేకంగా అభివృద్ధి చెందడం అవసరమని శ్రీ లాల్ బహదూర్ నేడు తమ ప్రసంగంలో వివరించారు

ప్రధాని సూచించిన వాటిలో ఉపసంఘాలలో దిగువ రాష్ట్రాలకు ప్రాధాన్యం ఉంటుంది.

వ్యవసాయం : మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్, పంజాబ్ మధ్యప్రదేశ్, బీహార్, మైసూరు ఒరిస్సా.

సాధన సంపత్తి : రాజస్థాన్, అస్సామ్, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మద్రాసు, మహారాష్ట్ర.

పరిశ్రమలు - విద్యుచ్ఛక్తి రవాణా: మద్రాసు, ఒరిస్సా బీహార్, పంజాబ్ ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, కేరళ, ఉత్తర ప్రదేశ్.

సాంఘిక సంక్షేమం, గుజరాత్, రాజస్థాన్, మద్రాసు బీహార్, పశ్చిమ బెంగాల్.

నాలుగవ ప్రణాళికాకాలంలోమరో 2500 నుండి 3000 కోట్ల రూపాయల మేరకు అదనపు వనరులను సమకూర్చుకొనవలసి ఉంటుందని ఆర్థికమంత్రి చేసిన సూచనపై ముఖ్యమంత్రులు సూటిగా ఎట్టి వ్యాఖ్యానాలు చెయ్యలేదు. అయితే గతంలో కేంద్రం ఇచ్చిన అప్పులపై వడ్డీ చెల్లించవలసి ఉండటం,

(మిగతా 6వ పేజీలో)

మరో 3 వేల కోట్ల మేరకు అదనపు వనరులు చేకూర్చాలని సూచన

న్యూఢిల్లీ అక్టోబర్ 27 (పి టి ఐ)

నాలుగవ ప్రణాళిక కాలంలో అదనపు పన్నుల ద్వారా రాష్ట్రాలు 2500 కోట్ల నుండి 3000 కోట్ల రూపాయల మేరకు సేకరించవలసి ఉంటుందని ఆర్థిక మంత్రి టి టి. కృష్ణమాచారి నేడు జాతీయాభివృద్ధి సమావేశంలో సూచించినట్టు తెలుస్తున్నది

పన్నులను వసూలుచేయడానికి ఆర్థికమంత్రి సూచించారు పన్నుల ఎగవేతను, అందులో అమ్మకంపన్ను ఎగవేతను నిరోధించాలన్నారు. అధిక వ్యవహారోత్పత్తుల దృష్ట్యా ఆదాయాభివృద్ధికి అవకాశం ఉంటుందేమో పరిశీలించాలన్నారు. కొన్ని సందర్భాలలో పన్ను తక్కువైతే పన్నుల ఎగవేతనుని వారించడానికి అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.

ప్రధాని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు ప్రసంగించిన తర్వాత శ్రీ టి టి కె. మండలి సమావేశంలో మాట్లాడారు

వనరుల అందుబాటును దృష్టిలో పెట్టుకుని ప్రణాళిక పెట్టుబడి నిర్ణయం జరిగినదని ఆర్థిక మంత్రి వివరించారు ప్రణాళిక వ్యయం పెరిగితే భర్తీకు తగుట కు పేట్టు సాధన సంపత్తిని సాధ్యమేరకు తక్కువ చేయడంలో వారని శ్రీ కృష్ణమాచారి సూచించారు ప్రణాళిక పొదుపు కార్యక్రమ, వనరుల సమీకరణ, ప్రణాళిక కేటాయింపులపై ఎన్ పద్దుల భారం పన్నులపై పడవచ్చునని ఆయన అన్నారు పెట్టుబడి వ్యయం తొలిదశలో మొదటి మూడు ప్రణాళికలకు కలిపి ఎంతఖర్చు జరిగినదో ఇప్పుడు నాలుగవ ప్రణాళికకు అంత అవసరమవుతున్నదని ఆయన అన్నారు.

అశోక మెహతా సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (పి.టి ఐ.)

నాలుగవ ప్రణాళిక పని ప్రదర్శనాన్ని దానికి ఆర్థిక సాంఘిక పరిపాలనా రంగాలలో క్రమశిక్షణను పాటించడం అవసరమని ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడు జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో

(మిగతా 6వ పేజీలో)

అశరీరవాణి చమత్కారం

(పెస్ట్ విక్, స్కాట్లాండ్, అక్టోబర్ 27 (ఎ పి)

ఇక్కడి విమానాశ్రయంలో "నేను మాటల్లో మీబరువు తెల్పేయం కాస్త వచ్చి మీబరువును చుసుకోండి" అని ప్రయాణీకులను ఆప్యాయంగా ఆహ్వానించే రెండు యంత్రాలను అమర్చారు

అలా అయస్కాంతాలు పిలిచేసరికి పలువురు ప్రయాణీకులు సమ్మోహితులై అక్కడ గుమికూడారు ఆ యంత్రంపైకి ఎక్కినవారికల్లా బరువు చెప్పింది అందరికీ సరిగానే తోచింది అక్కడ క్యూ ఏర్పడింది. ఆ మీదట నేవలం బరువు చెప్పడమేకాక వ్యాఖ్యానాలు చేయడం ప్రారంభించింది

కాస్త లావుగా ఉన్న కాలికకు బరువు చెప్పి "మితిమీరుతున్నది" అని వ్యాఖ్యానించేప్పటికి సిగుపడి ఆ అమ్మాయి సరుగ్గా తిప్పోయింది

నడి వయస్కురాలైన మహిళకు "లిండి అదివు తప్పింది" అని సలహా ఇవ్వగా ఆమె కంగారుపడి వెక్కిళ్లు వెళ్ళింది.

ఉత్సాహంగా వచ్చిన యువకుడికి "గాలికి కొట్టుకుపోయేట్టుగా ఉన్నావు" అని చెప్పగా అతడు సబ్బుడైనాడు

ఇలా సంస్టీవర్డెస్ మెషిన్ పైకి ఎక్కిన వెంటనే "లావు ఎక్కువ అవుతున్నది జాగ్రత్త" అని సలహా ఇవ్వగా "అబద్ధం" అని ఆమె కేక పెట్టింది

నిజానికి వాళ్ళందరిని యంత్రంలోమండి వెలువడిన అశరీర వాణిలాగా హ్యూఆర్మ్ స్ట్రాంగ్ అనే విమానాశ్రయ ఉద్యోగి ఒకరు అద్దాలు అమర్చిన అరలో నిలబడి యంత్రం చూపిన బరువుకు వ్యాఖ్యలు జోడించి చెప్పాడు. ఎవరూ ఫిర్యాదు చేయకుండా తన పాటగానే భావించి ఊరుకోవడంతో ఆ ఉద్యోగి చమత్కారం చిక్కులకు దారి తీయకుండానే ముగిసింది

వరదలవల్ల గండ్లు పడిన చెరువుల మరమ్మతులకై చర్యలు

పబ్లిక్ వర్క్సుశాఖలో ప్రత్యేకంగా మూడు డివిజన్ల ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 27

ఇటీవల వరదల వల్ల కట్టలు తెగిన పెక్కు చెరువులకు ఎరమ్మతులను తక్షణమే చేసే నిమిత్తం పబ్లిక్ వర్క్సుశాఖలో ప్రత్యేకంగా మూడు డివిజన్ల ఏర్పాటుకు సంకల్పించినట్టు రాష్ట్ర మంత్రి శ్రీ ఎన్ సుబ్బారెడ్డి నేడిక్కడ ప్రకటించారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రత్యేకంగా ఒక డివిజను గుంటూరు జిల్లాకు రెండవ డివిజను కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు మరొక డివిజను ఏర్పాటు కానున్నట్టు అయన వివరించారు.

వచ్చే సంవత్సరం జూన్ నెలలోగా మరమ్మతులను పూర్తి చేయవలసిందిగా ఈ 3 డివిజన్లను ఆదేశించడం జరగగలదని మంత్రి వివరించారు

వరదలకు గురియైన ప్రాంతాలలో పర్యటన జరిపి నిన్నటి రోజున రాజధానికి తిరిగి వచ్చిన పబ్లిక్ వర్క్సు మంత్రి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ మామూలుగా ప్రతి వర్షాకాలంలోను ముంపువల్ల కలిగేనష్టానికన్నా 10 శాతం అధికంగా ఈ సంవత్సరం పంటలకు నష్టం వాటిల్లగలదని వివరించారు ఈసంవత్సరం అత్యధికంగాఉండగలదని ఆశించిన పంటల నాశనంవల్ల నష్టం భర్తీకాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

వరదలవల్ల మొదటిపంట దెబ్బతిన్న ప్రాంతాలలో పంటకాలపు పరిమితి మేరకు రెండవ పంటనీరు అత్యంత ప్రాధాన్యం ప్రాతిపదికపై సరఫరా చేయవలసిందిగా ఆదేశాలు జారీచేసినట్టు కూడా మంత్రి వివరించారు

ఈ సంవత్సరం కృష్ణా డెల్టాలో రెండవ పంటకై 2.9 లక్షల ఎకరాల మేరకు నీరు సరఫరా చేయడం జరుగుతుందని అయన వివరించారు

రాష్ట్రంలోని ప్రధానమైన మూడు విద్యుదుత్పాదక ప్రాజెక్టుల నిర్మాణం పురోగతిపట్ల ఆయన సంతృప్తి వ్యక్తపరిచారు.

నాలుగవ ప్రణాళిక తొలి సంవత్సరం పనిచేసేవారికి తృతీయ ప్రణాళికా లక్ష్యంగానిర్ణయించిన 500 మెగావాట్ల

(మిగతా 6వ పేజీలో)

నగర కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటుకు అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27

నగర మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగ కార్యక్రమ నిర్వహణ తీరుపట్ల అసంతృప్తి ప్రకటిస్తూ, కార్పొరేషన్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని మేయర్‌ను 21 మంది ప్రతిపక్ష సభ్యులు నేడుకోరారు

ఈ విభాగ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికిగల మార్గాలను సూచించే నిమిత్తం అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆ సభ్యులు తాము సమర్పించిన తీర్మానంలో పేర్కొన్నారు

వెదురుపాక గ్రామంలో పోలీసు సంఘటన: ముగ్గురికి గాయాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 27

తూర్పుగోదావరి జిల్లా వెదురుపాక గ్రామంలో గత ఆదివారం రాత్రి జరిగిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు.

ఈ సంఘటనలో ఇంటి యజమాని కుడిముంజేతిని ఆతని కుమార్తె ఎడమముంజేతిని కోల్పోయారు పదిహేనవత్సరాల బాలునికికూడా గాయాలుతగిలాయి గాయాలు పొందిన వారిని కాకినాడ [illegible]

రాజ్యసభ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా సంజీవరెడ్డి

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (పి టి ఐ)

రాజ్యసభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డిని కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నామినేట్ చేసింది

శ్రీ కె సి పాండేకు రాజీనామా చేసినందువల్ల ఈ ఖాళీ ఏర్పడింది.

నదీజలాల సమస్యపై గురువారం నాడు ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (యు ఎన్ ఐ.)

కృష్ణా గోదావరి నదీ జలాల వివాదపు సమస్యను పరిష్కార మార్గాన్ని అన్వేషించడానికి మహారాష్ట్ర మైసూరు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రుల సంప్రతింపులు గురువారం నాడు 6 గంటలకు ప్రారంభమవుతాయి

జాతీయ అభివృద్ధిమండలి సమావేశానికి హాజరయ్యేందుకు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పుడిక్కడేవున్నారు

మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సంభాషణల కొరకు ఏర్పాటయ్యే సమావేశానికి కేంద్ర నీటి వనరులు విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డాక్టర్ కె.ఎల్ రావు అధ్యక్షత వహిస్తారు ఆగస్టు నెలలో ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది

రాష్ట్రంలో రోజుకు 14 దొంగతనాలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్ళలో దొంగతనాలు చేసే దొంగతనాలు రోజుకు 14 చొప్పున జరుగుతున్నాయి

గత జూన్‌తో అంతమైనమూడు నెలల కాలంలో ఇలాంటి దొంగతనాలు 1247 జరిగాయని వివేదికలవల్ల తెలుస్తున్నది గత సంవత్సరం ఇదే నెలలో జరిగిన దొంగతనాలకంటే ఇది స్వల్పంగాతక్కువ

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, అక్టోబర్ 27

ప్రారంభ ధర	31.75
ముగింపు ధర	31.

సుడాన్ మంత్రివర్గం బర్తరఫ్: సర్వాధికారాలు అధ్యక్షునికైవసం

బీరుట్, అక్టోబర్ 27 (రాయిటర్)

సుడాన్ మంత్రివర్గాన్ని, సైనిక దళాల ఉన్నతాధికార మండలికి అధ్యక్షుడు ఇబ్రాహిమ్ అబౌద్ నిన్నరాత్రి బర్తరఫ్ చేసారు.

ప్రజల పక్షపాతాభిప్రాయానికి అనుగుణంగా కార్యాచరణను కైకొన్నానని, సమావేశాలు జరిగే [illegible] యాత్రపై పోలీసులను [illegible] ప్రారంభించిన ఘటనలు [illegible] సంఘటనకు తత్ఫలితంగా [illegible] మృతికి దారితీసాయి.

సమావేశాలు జరిగే [illegible] ఆదివారం నిన్న రాత్రి రేడియోలో ప్రకటన చేస్తూ ఆయన అన్నాడు

ఖార్టూమ్‌లో జరిగిన రోజులుగా జరిగిన ప్రదర్శనలను పురస్కరించుకొని అధ్యక్షుడు అబౌద్ ఈ చర్యలు గైకొన్నారు.

ప్రధానుల చర్చలలో ప్రతిష్టంభన

మరోరోజు ఢిల్లీలో ఉండి సమస్య పరిష్కారానికి కృషిచేయడానికి సిరిమావో అంగీకారం

న్యూఢిల్లీ అక్టోబర్ 27 (పి టి ఐ)

ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రితో చర్చలు కొనసాగించడానికై ఢిల్లీలో మరో రోజు ఉండేందుకు సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే అంగీకరించారు.

సింహళ భారతీయుల భవిష్యత్తుపై ఇరు దేశాల ప్రతినిధివర్గాల మధ్య జరుగుతున్న చర్చలలో ఇంకమించగా పరిష్కరించ ప్రతిష్టంభనను తొలగించడానికి ఇరు దేశాల ప్రధానులు రేపు తుదిసారిగా ప్రయత్నిస్తారని అధికార వర్గాలద్వారా తెలుస్తోంది

నేటి ఉదయం జరిగిన ప్రధానులు సుమారు గంటన్నర చర్చలు జరిపినప్పటికి ఏదేశ పౌరసత్వం లేని యీ ప్రజలను ఏదేశం (సింహళం - భారతదేశం) ఎంతమందిని తీసుకోవాలనే సమస్యపై గల అభిప్రాయ భేదాలు తొలగి పోనట్టు తెలుస్తోంది

రేపు జయబ్రదేరి కొలంబో వెళ్ళవలసిన శ్రీమతి బండారు నాయకే ఇప్పుడు గురువారం నాడు బ్రసెల్సు వెళ్ళాలని వెడతారు

ఢిల్లీలో మరోరోజు ఉండవలసిందిగా శ్రీమతి సిరిమావోను కోరుతూ శ్రీ శాస్త్రి పంపిన ఆహ్వానాన్ని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేటి సాయంత్రం ఆమెకు అందచేశారు

సింహళ భారతదేశాల మధ్య చిరకాలంగా వస్తున్న యీ వివాదాన్ని అంతమొందించాలనే ఆతురతతోనే శ్రీ శాస్త్రి శ్రీమతి సిరిమావోను మరొక రోజు ఢిల్లీలో ఉండవలసిందిగా కోరారని పరిశీలకులు భావిస్తున్నారు.

లాంఛనప్రాయంగా కూడా ఇరు ప్రతినిధివర్గాల మధ్య నేడు ఎట్టి సమావేశం జరగలేదు ఉదయంజరిగిన ప్రధానుల చర్చలలో, ఆయా ప్రతినిధివర్గాలలోని మంత్రులు సహకరించారు

నేటి సాయంత్రం జరగవలసిన

(మిగతా 6వ పేజీలో)

మీకెంతో ప్రియమైన పనామాను సంబరంగా ధరించిన సంగతులు



ధూమపానమునకు, బహుళాదరించుటకు మంచి ఆహ్లాదకరమైనది పనామా

1 హాయినిగొలిపే పొగనిచ్చుటకు ఏరి కొని కలిపిన వర్జీనియా పొగాకుల మిశ్రమమే మీ పనామా!

2 ఆ తరగతి బ్రాండ్‌ల అమ్మంతో అగ్రస్థానం అందుకొని భారత దేశమంతటా ప్రజాదరణతో పేరుపొందినది మీ పనామా

3 దేశములో ఎక్కువగా నాల భాగములందు వాడబడేది మీ పనామా

4 ఈనాడు గ్రామముల్యతకు వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్లను ఎన్నో ఏండ్లక్రితమే అమలులోనికి తెచ్చిన మొట్టమొదటి బ్రాండ్ మీ పనామా

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి 56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

పంచాంగం

బుధవారం. అక్టోబర్ 28

శ్రీ సర్వధారి నామ సంవత్సరం ఆశ్వయుజ కృష్ణ అష్టమి సాయంత్రం గం 2-25 నిల వరకు తదుపరి నవమి పుష్యమి మధ్యాహ్నం గం 12-59 నిల వరకు. తర్వాత ఆశ్లేష వర్జ్యం లేదు.

ఈరోజు మధ్యాహ్నం వరకు కొత్త పనులను ప్రారంభించుటకు మంచిది గాదు వ్యాపారపు పెట్టుబడులు స్వీకరించుట ప్రమాణములు తలపెట్టుట మంచిది గాదు

మధ్యాహ్నం సాయంత్రము వ్యక్తి వ్యాపారాదులకును ఉద్యోగ ప్రయత్నములకును కోర్టు వ్యవహారములకును, పొంగిన కార్యక్రమములకును అనుకూలముగానుండును గృహారంభము అక్షరాభ్యాసము భూవిషయములకు మంచిదిగాదు

వ్యాపార రంగం - బంగారము ధర హెచ్చును. వెండి ప్రతి ధరలు తగ్గును నూనె నూనెగింజలు, స్టాకులు షేర్లు మార్పులేకుండును

ఆంధ్రభూమి

బుధవారం, 28 అక్టోబర్ 1964

అదుపు తప్పుతున్న ఆహార సమస్య

రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశంలో మాటాడుతూ ప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ఆహారధాన్యాల రేషనింగ్ సూచించారు. శాసన బద్ధమైన రేషనింగును మొదట మహానగరాలలోనూ క్రమంగా తక్కిన నగరాలలోనూ పట్టణాలలోనూ ప్రవేశపెట్టడం అవసరమని ప్రధాని ఉద్దేశిస్తున్నట్లు అర్థమవుతున్నది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కూడా అదే అభిప్రాయంలో ఉంది. పెద్ద పట్టణాలలో రేషనింగ్ ప్రవేశపెట్టడం ఒకటే శరణ్యమని పెద్దలు భావిస్తున్నారు. కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆ సూచనపట్ల అంత సుముఖంగా లేనట్లు తెలుస్తున్నది. పాలకవర్గంలోనే విభిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వెనుకటివంటి సమస్య ఎదురైంది. ఏమి చెయ్యడానికీ పాలుపోక వారు పరిపరి విధాల ఆలోచిస్తున్నారు. రేషనింగు అమలుపరిస్తే ఒక బాధ; లేకపోతే మరొక బాధ.

ప్రధాని ఆలోచనలు ఒక మార్గంలో నడుస్తున్నాయి. ఈ బెడద తెచ్చిపెట్టినది వర్తక వాణిజ్య సంఘాలని ఆయన గట్టి విశ్వాసం: అందులో బాలాపరకూ నిజం ఉంది. కష్టసమయాన్ని చూసుకుని వర్తక వర్గాలు సంఘాన్ని పీడిస్తున్నాయి. వాళ్ళ సంఘ వ్యతిరేక ప్రవర్తన పితిమీరిపోతున్నది. ఐతే అందు కెవరూ ఆశ్చర్యపడనక్కరలేదు. మొదటి ప్రపంచ యుద్ధకాలంనుండి నేటివరకూ ప్రతి క్లిష్ట సమయంలో నూ మన వర్తక వాణిజ్య సంఘాలు అవినీతికరంగానే ప్రవర్తించాయి. చరిత్ర తెలిసిన ప్రధాని ఆ వర్గాలను అంతనమ్మగల్గడం ఒక్కటే ఆశ్చర్యం. ఇప్పుడాయన వర్తకవర్గాలపై తీవ్ర చర్య తీసుకోడానికి సూచనలు చేస్తున్నారు అధికధరలకు అమ్మినవారిని శిక్షించడానికి పర్యాటలు చెయ్యాలంటున్నారు ఆ పర్యాటు చెయ్యవలసిన బాధ్యత ముఖ్యమంత్రులకు వదిలివేశారు

ప్రధాని శాస్త్రి అనుభవజ్ఞులు పరిపాలనాదక్షులు అని పేరు సంపాదించుకున్నారు కాని యీ ఆహార సమస్య స్వయంకృతం. ప్రస్తుత విధానంలో నిలోపాలు ఆయనకింకా పూర్తిగా అంతు చిక్కలేదనే చెప్పాలి సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వర్తకులను శిక్షించాలని చెప్పడం సులభం: ఆచరణలో ఆ పనిచేసే వర్తకులను సక్రమ మార్గానికి తీసుకురావడం చాలా కష్టం శాసనాలు రూపొందిస్తే అంతాచక్కబడిపోతుందని ప్రధాని భావన నేడు యీ క్లిష్టపరిస్థితి రావడానికిగాని. వర్తక సంఘాల అక్రమచర్యలకుగాని కారణం తగిన శాసనాలు లేకపోవడం కాదు. సమృద్ధిగా శాసనాలున్నాయి అవి సక్రమంగా అమలు జరిగేదెలాగ? అమలు పరిచేవారెవరు? అవీ కీలక ప్రశ్నలు. గ్రంథం అంతా అక్కడే ఉంది

ఏవైనా కొత్త విధానాలను ఆలోచించేటప్పుడు, అవి అమలు జరగడానికి పాలకవర్గాలలోని అవినీతి ఎంత పరకూ అడ్డువస్తున్నదనేది కూడా ప్రధాని ఆలోచనా వేయవలసి ఉంది. కాకలు తీరిన అగ్ర రాజకీయ నాయకుడు లాల్ బహాదూర్ గారికి వాస్తవిక పరిస్థితులు తెలియక పోవు. ఉదాహరణకు ఇన్‌కమ్‌పన్నుకు ఎగవేత సమస్యను ఆయన తీసుకోవచ్చు. వేల కోట్ల రూపాయల పన్ను వసూలుకాకుండా బకాయి పడిందని ప్రభుత్వమే అంటున్నది. ఎందువల్ల? సర్వాధికారాలతోనూ కూడిన శాసనాలు సవాలక్ష ఉన్నాయి. బకాయి ఎందుకు వసూలు కావడంలేదు? ప్రభుత్వ యంత్రాంగంలోని అవినీతి కొంత కారణం. పంపన్న వాణిజ్య, పారిశ్రామికవర్గాలకు పాలకవర్గంలో ఉన్న పలుకుబడి కొంత కారణం. ఎన్ని చట్టాలు శాసనాలు వున్నా ఏమి ప్రయోజనం? ఔర్యీర్య మవుతున్నాయి.

ఆహారధాన్యాల విషయం వచ్చేసరికి రాష్ట్ర స్థాయిలో అదే పరిస్థితి. భారీ భూస్వాముల ప్రాబల్యం రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంటుంది. టోకు వర్తకుల ప్రాబల్యం ఉంది; నిజానికి రాష్ట్రస్థాయిలో యీ వర్గాలనూ పాలకవర్గాన్ని విడదీసిపోట్చుకోవడం కష్టం ఊరనిరవ్యాయంగా కలిసిపోయాయి. ఊరకనే శాసనాలు సృష్టించి ఏం ప్రయోజనం? అవి నిష్ప్రయోజకంగా అమలుజరుగుతాయనే భావావరణంగాని, పరిస్థితులు గాని లేవు. కంట్రోళ్లూ, రేషనింగూ సూత్రప్రాయంగా మంచివే; అనుసరించదగినవే. కాని ప్రతి లోపాలను విడవాడని పాలకవర్గమూ, సాంఘిక బాధ్యత లేని వాణిజ్య వర్గమూ, అవినీతికరమైన ప్రభుత్వ యంత్రాంగమూ మూడూ సమకూరినప్పుడు కంట్రోళ్లూ రేషనింగూవల్లా అవినీతి మరింతవిజృంభిస్తుంది

ఐతే గత్యంతరమేమిటనే ప్రశ్న వస్తున్నది. నేటి విషాదపరిస్థితి నుండి దేశం బైటపడడం అంత సులభం కాదు చిట్కా వైద్యాలు పని చెయ్యవు దేశంలో ఆహారధాన్యాల లోటు ఉన్నమాట నిజమే. కాని కృతకంగా మరింత సంక్లిష్టం చెయ్యబడింది. పదిహేడేళుగా పాలకవర్గం అనుసరిస్తున్న అవకతవక విధానాలు కొంత కారణం; కానాటికీ పెరుగుతున్న రాజకీయ అవినీతి. తత్ఫలితంగా శిథిలమవుతున్న సాంఘికశీలం కొంత కారణం ఈ రెండింటినీ చక్కదిద్దడానికి ప్రయత్నించకుండా యితర విధానాలెన్ని అవలంబించినా నిష్ప్రయోజనం. ప్రధాని యీ రెండింటి ప్రసక్తి తీసుకు రాకుండా మౌనం దాల్చారు.

పండితనెహ్రూ ప్రధానిగా ఉన్నంతకాలం అహర్నిశలూ సోషలిజాన్ని తన సహచరులకు ప్రబోధించారు. పార్టీ సహకారంఆయన కెంతవరకూ లభించింది? పైకి నెహ్రూ సిద్ధాంతాలు ఏకరువు పెడుతూ ఆచరణలో మాత్రం అడుగడుగునా వాటిని భగ్న పరచిన వారే పాలకవర్గంలో ఎక్కువ ఆ ద్వంద్వ విధానాన్ని కాంగ్రెస్ పెత్తందార్లు ఒక లక్షితకళగా సాధన చేశారు. అప్పుడు సోషలిజమ్ గురించి లాంఛనంగా మాటాడడానికి కూడా స్వస్తి చెప్పారు. అటువంటి వారిలో లాల్ బహాదూర్ ఎంతవరకూ పరివర్తనం తీసుకురాగలరు?

ఆహారసమస్య యింత భీకరరూపం దాల్చడానికి దాల్చిందో సరియైన సంజాయిషీ పాలకవర్గం చెప్పలేక పోతున్నది. జూన్ నుండి ఎందుకింతగా కోపమించింది? కారణాలు వారికే సరిగా తెలియకపోయి ఎవరితోచిన ప్రకటన వారు చేస్తున్నారు. సగటు మాయమైతే బయటకు తీయించలేక రేషనింగు పెడతామంటున్నారు నిజానికి రేషనింగు అనవసరం; అనర్థదాయకం. 1952 నాటి కంటె నేటి పరిస్థితి దిగజారిపోయిందా? భారీ భూస్వాములనూ, మిల్లర్లనూ, పావుకోళ్లనూ, టోకు వ్యాపారస్థులనూ చీకటి బజారునూ సక్రమంగా కంట్రోలు చెయ్యగల్గినప్పుడు రేషనింగుఅక్కరలేదు వాళ్ళ ప్రాబల్యానికి లొంగిపోయి ఒకవుళ ప్రజానీకాన్ని "కంట్రోలు" చెయ్యడం అవస్యమార్గం. అధిష్ఠానవర్గం యీసమస్యను పునరాలోచించడం అవసరం.

ఎ. సి.సి. సమావేశాలు జరిగే నెహ్రూనగర్ లో శిల్పకళా విన్యాసం

గుంటూరు అక్టోబర్ 27 (పిటిఐ)

ఇక్కడ నవంబర్ 7వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఎ.ఐ.సి.సి. సమావేశాల నిమిత్తం మాతవరంగా నిర్మిస్తున్న నెహ్రూ నగర్‌లో సింహద్వారం సమావేశ పందిళ్ళు ఇతర ద్వారాలు అలంకరించటానికి రెండు వందలమంది సాంకేతిక నిపుణులు, కళాకారులు రేయింబవళ్ళు నిర్విరామంగా కృషిచేస్తున్నారు

సింహద్వారానికి అనుబంధంగా నిర్మిస్తున్న ఒక పొర్వు ద్వారానికి స్వర్గీయ ఆంధ్రకేసరి టి ప్రకాశం పేరుపెట్టారు ఇక్కడ ఆంధ్రుల శిల్పకళాశాస్త్రపునాదుల్ని ప్రస్ఫుటం చేసే కళానమూనాలు చేయటంలో దాదాపు 80 మంది శిల్పనిపుణులు నిమగ్నులైనారు.

సమావేశ పందిరిని అలంకరించటానికి 14,000 గజాల ఖాదీవస్త్రాన్ని వినియోగిస్తున్నారు ఈ వస్త్రాంతంలోనే పందిరి అలంకరణ పూర్తి యౌతుంది

కాంగ్రెస్ సేవాదళ్ శాయకులు గుంటూరు, విజయవాడ కేంద్రాలలో దాదాపు 500 మంది స్వచ్ఛంద సేవకులకు శిక్షణను ఇస్తున్నారు

ఎ. ఐ. సి. సి. సమావేశాలలో పాల్గొనే ప్రతినిధులు తిరుపతిలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవటానికి వీలుగా గుంటూరు నుండి కాంగ్రెస్ స్పెషల్ ట్రెయిన్ తిరుపతికి బయలు దేరుతుంది

2 లక్షల మంది జవుళి కార్మికులకు కరువు భత్యం మంజూరు

గుజరాత్ పారిశ్రామిక కోర్టు తీర్పు

అహమదాబాద్, అక్టోబర్ 27 (పిటిఐ)

జవుళిమిల్లులు. బాటి సిబ్బంది మధ్యన ఏర్పడిన వివాదంలో గుజరాత్ పారిశ్రామిక కోర్టు పుల్ బెంచి. గుజరాత్‌లోని జవుళిమిల్లుల కార్మికులు దాదాపు 2 లక్షలు మంది ఈ కార్మికులలో అధిక సంఖ్యాకులు అహమదాబాద్‌లో నివసిస్తున్నారు పటా 1లోటి 60 లక్షల రూపాయలు కరువుభత్యంగా ఇవ్వాలని తీర్పునిచ్చింది.

రాజకీయ పర్యావలోకనం

ఉన్నత విద్యారంగంలో కొన్ని అవసరమైన సంస్కరణలు

రాష్ట్రంలోని వివిధ విద్యారంగాలలో ఏర్పడ్డ సమస్యలను పరిశీలించి ఉన్నత విద్య, పాఠశాల విద్యా విధానం, ప్రాథమిక విద్యారంగాలలో ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమయిన చర్యలను గురించి సలహాలివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమావేశం ఫలితంగా రెండు మూడు విషయాలలో ముందు కార్యక్రమానికి పునాదివేయబడింది మొదటిది, విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయ భాషల ద్వారా బోధన జరుపుటకు వీలుగా అవసరమైన ముఖ్య చర్యలు తీసుకోబడతాయి. వివిధ విషయాలలో విద్యార్థులకు పాఠ్యగ్రంథాలుగా పనికివచ్చే కొన్నింటిని ఆంగ్లము నుంచి ప్రాంతీయ భాషలోకి తర్జుమా చేయడం సాంకేతిక పదాలకు ప్రాంతీయ భాషలో సరియయిన తర్జుమాలను తయారుచేయడం విశ్వవిద్యాలయాలలో బోధింపబడే విషయాలను గురించి విద్యార్థులు జ్ఞానసంపాదనకు అధ్యాపకులకు సహాయంగా ఉండునట్లు ప్రాంతీయభాషలలో పరిశీలకులు పుస్తకాలు రచించడం. ప్రాంతీయభాషలో విస్తరణ ఉపన్యాసాలు విరివిగా ఏర్పాటు చేయడం. కాలేజీలలోను విశ్వవిద్యాలయాలలోను ప్రాంతీయ భాషలో బోధించుటకు అధ్యాపకులకు శిక్షణ ఏర్పాటు చేయడం యీ సందర్భంలో ముఖ్యమయిన సూచనలు

కాలనిర్ణయం అవసరం

వీటిలో కొన్ని సూచనలను గురించి పని వెంటనే ప్రారంభించవచ్చు. అయితే చివర విషయం అన్నింటికంటె క్లిష్టమైనది. ఎక్కువ కాలం పట్టేది కాబట్టి దానిని కూడా వెంటనే ప్రారంభించి ఏర్పాట్లు చేయుట అవసరం. ఇప్పుడు కాలేజీలలోను, విశ్వవిద్యాలయాలలోను అధ్యాపకులు మొదటి నుంచి ఇంగ్లీషులో బోధించుటకు అలవాటు పడినవారగుటచే ప్రాంతీయ భాషలో వారు బోధించుటకు ఉపక్రమించడానికి కొంత ప్రత్యేక ప్రయత్నం, వ్యవధి అవసరమవుతుంది.

ప్రాంతీయభాషలో బోధన ప్రవేశపెట్టుటకు ఒక నిశ్చితకాలం నిర్ణయించబడినట్లయితే ఆ వాటికి విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులంతా దానికి కట్టుబడి ప్రాంతీయభాషలో విద్యాబోధనకు కృషి చేయగలుగుతారు. 1971 లేక 1972 ప్రణాళికాకాలం అంతంలోపలికి యీ మార్పు అన్ని విశ్వవిద్యాలయాలలోను ప్రవేశపెట్టుటకు నిర్ణయించడం సమంజసంగా ఉంటుంది. అదేవిధంగా ముఖ్యమైన పాఠ్యగ్రంథాలను ప్రాంతీయ భాషలోకి తర్జుమా చేయుట పూర్తి అవడానికి కూడా ఒక తేదీ నిర్ణయించి. ఆ కార్యక్రమ నిర్వహణకు రాష్ట్రంలో మూడు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు ఇతర ప్రముఖ విద్యావేత్తలుగల కమిటీని వెంటనే ఏర్పాటుచేయడం మొదటి కర్తవ్యంగా భావించాలి

ఉన్నత విద్య లక్ష్యాలను స్పష్టంగా నిర్వచించడం, వాటిమేరకు ఇతర మార్పులు చేయడం అవసరం ఈ లక్ష్యాలలో ప్రధానమైనవి-1 జ్ఞానాభివృద్ధి కొరకు వివిధ భాషలలో పరిశోధన పెంపొందించడం 2. ప్రజాస్వామ్య విధానాన్ని జయప్రదం చేయుటలో తమ తమ బాధ్యతలను పూర్తిగా గుర్తించి వ్యవహరించగల పౌరులను తయారు చేయుట. 3 సాంకేతిక నైపుణ్యాంగడించడంతోపాటు జాతి సర్వతోముఖ పురోగమనానికి తోడ్పడగల సంస్కృతి సంపాదించిన జాతిని తయారుచేయడం

అధ్యాపకుల బాధ్యత

విశ్వవిద్యాలయాలు యీ ఉన్నత లక్ష్యాలు పెంపొందించడానికి ప్రధాన బాధ్యత వాటిలో అధ్యాపకులపైన ఉంది దానికై వారు పనిచేసే వాతావరణం అనుకూలంగా ఉండాలి. ఉన్నత విద్య పరిశోధన అనగా సత్యాన్వేషణ అని గ్రహించినట్లయితే దానికై కృషి చేయడానికి అధ్యాపకులకు స్వేచ్ఛ ఉండడం అవసరమని అంగీకరించాలి ఒక ప్రక్క విశ్వవిద్యాలయ అధికారులకు తోడు అధ్యాపకులు కూడా పరిపాలనకు సంబంధించిన బాధ్యతలను నిర్వహించడంలో నిమగ్నులై ఉండటానికి అవకాశం ఉండదు.

విశ్వవిద్యాలయ చట్టాలలో మార్పులు

ప్రభుత్వం ఏర్పాటుచేసిన సమావేశం చేసినసూచనలలో మరికొన్ని ఉన్నాయి. మొదటిది, విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు రెండుసార్లకంటే (అనగా పది సంవత్సరాలకంటె) ఆపదవులలో ఉండకూడదని, ఉపాధ్యక్షులు. ఛాన్సెలర్ అయిన గవర్నర్ చేత నియమింపబడవలసినవని రెండవది రాష్ట్రంలోని మూడువిశ్వవిద్యాలయ సెనేట్ సభ్యుల సంఖ్య 120 వరకు పెంచి వాటిలో శాసన సభ, పార్లమెంటు సభ్యుల ప్రాతినిధ్యం 8 నుంచి 15 వరకు, పట్టభద్రులదత్త ఎన్నికయ్యేవారి సంఖ్య 25 వరకు పెంచాలని.

వీటిలో మొదటి సూచన సమంజసమైనదే. అధికారం చలాయించడానికి అనువుగా ఉండే ఏ పెద్ద పదవిలోనూ ఎన్నికద్వారా వచ్చిన అధికారులు కంటె ఎక్కువ పదవీ పోరు చేయడం అనేక రంగాల మంచికాదు ఈ నిబంధన విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు కూడ వర్తింప జేయడంలో అభ్యంతరం ఉండకూడదు ఆ నిషేధం చట్టంద్వారా చేయవలసివస్తే ఆ విధంగా విశ్వవిద్యాలయ చట్టాలను సవరించాలి ఉటుంది.

ఇ. సెనేటు సభ్యత్వంలో శాసనసభ్యుల సంఖ్య పెంచాలనే సూచన కొంతవరకు సమర్థవంతమైనదే ప్రత్యేకంగా ఉన్నత విద్యాబోధనకు సంబంధించిన సమస్యలు నిర్ణయించేసంస్థలలో (అకాడమిక్ కౌన్సిల్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మొదలయిన) వాటిలో

శ్రీ. సి. వి. హెచ్. రావు

రాజకీయ వాదులు ప్రవేశించకుండా చూడడం అవసరం అదేవిధంగా విశ్వవిద్యాలయ లలో అధ్యాపకులను ఎన్నికచేసేసంస్థలలో అధ్యాపకులలో ప్రవీణులైనవారికి మాత్రం స్థానం ఉండేటట్లు నిర్ణయించవలాలి. వీలయినంతవరకు ఉన్నత విద్యకు సంబంధించిన అన్ని సమస్యలు పరిష్కారంలోను అధ్యాపకులకు విద్యావేత్తలకే ప్రధానపాత్ర ఉండాలి

సాయంత్రం కళాశాలలు

ఉన్నత విద్యకు సంబంధించినట్టిన్నీ ఇతర విద్యారంగాలకు సంబంధించినట్టి విన్నీ ఇతరసమస్యలు చాలావున్నవి వాటి గత ప్రణాళికా కాలంలో విద్యావ్యాప్తి ప్రణాళికా కార్యక్రమాల నిర్వహణకు అవసరమయిన నిబంధనలు తయారు చేయడానికి సంబంధించినంతవరకు విద్యారంగంలో మార్పులు సంస్కరణలు వెంటనే ప్రవేశపెట్టబడినా విద్యావిధానంలో ఇతర సంస్కరణలు కేంద్ర విద్యామంత్రి మండలి ఏర్పాటుచేస్తున్న జాతీయ విద్యా సంఘంవారి రిపోర్టు తయారయే వరకు వాటి అమలుకు సమయం తటస్థంగా ఉంటుంది. ఈ లోగా రాష్ట్రంలో ఉన్నత విద్యా సౌకర్యాలను విస్తృతం చేయడానికి మరికొన్ని సాయంత్రకళాశాలలు పెద్దపట్టణాలలో ఏర్పరచడానికి నిర్ణయించాలి విజయవాడ విశాఖపట్టణం కర్నూలు వరంగల్ పట్టణాలలో అట్టి కళాశాలలు ఏర్పాటు లాభకరంగా ఉంటుంది

పరీక్షా సంఘ సమావేశం

ఈ వారం లోగా జాతీయ అభివృద్ధి సంఘం సమావేశంలో వాయిదా పడిన ప్రణాళిక ముసాయిదా చర్చించబడి ప్రణాళికరూపం నిర్ణయించబడుతుంది ఆ సమావేశంలో జరిగిన నిర్ణయాలను అనుసరించి వివిధ రాష్ట్ర ప్రణాళికలు సాయి దాలాలి అవసరమయిన మార్పులు పెట్టబడి పెంచి తగ్గింపులు రూపాలు తమ ప్రత్యేక రంగాలలో ఏ విధంగా ప్రణాళిక ఖర్చుకు డబ్బు సమకూర్చుకోవ నిదని నిర్ణయించుకొనుటకు వీలవుతుంది.

కొన్ని ప్రశ్నలు

ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించినంత వరకు మన రాష్ట్రప్రణాళిక తుదిరూపం కేంద్రంనుండి కొన్ని నిర్ణయాలపైన ఆధారపడి ఉంటుంది వీటిలో ముఖ్యమైనవి- కేంద్రం ఎంత మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక కార్యక్రమాలకు సహాయం చేస్తుంది? రాష్ట్రంలో భారీ నీటిపారుదల విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణ కేంద్రం తన యాజమాన్యం క్రిందకు తీసుకుంటుందా? రాష్ట్ర ప్రణాళిక పెట్టుబడులకొరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కొత్త పన్నులు ఏవేని ఉన్నాయి? ప్రజల వద్ద నుండి ప్రణాళికాభివృద్ధి జనాలకొరకు అప్పుగా ఎంతడబ్బు సేకరించడానికి వీలుంటుంది? సాంఘికాభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు 8వ పాలంలో

ఇనుపరాణి

ఒంటిమామిడివద్ద ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆగాలని అభ్యర్థన

అయ్యా!

హైదరాబాదునుండి సిద్దిపేటకు వెళ్లే రోడ్డుపై మన్నె ఒంటిమామిడి బస్సుస్టాండువద్ద ఆర్ టి సి బస్సులు ఆపకపోవడంవల్ల కలుగుతున్న ఇబ్బందులను గురించి ఇదివరకే పర్యాయం అంధ్రభూమిద్వారా ఆర్.టి.సి అధికారులకు విజ్ఞప్తి చేసుకున్నాము. కాని మా విజ్ఞప్తి ఆర్ టి.సి. అధికారుల దృష్టికి వచ్చినట్లులేదు. ఆర్ టి సి కి పౌర సంబంధి అధికారి ఎవరైనా ఉన్నారా లేదా లేక సదరు సమాచార శాఖ ద్వారానైనా ప్రతికలలో ప్రచురితమవుతున్న విజ్ఞప్తులు ఆర్ టి.సి.కి అందుతున్నాయా లేదాని అనుమానంగా ఉంది

ఒంటిమామిడి బస్సుస్టాండు ఓరుగల్లు. మెదిలోళ్ళపల్లి, అచ్చాయపల్లి, బాగిరెడ్డిపల్లి, లోల్లూరు. తుమ్కి, నర్సాపురం, అంబారిపేట, కోకొండ, గూడెం మిర్జాపేట, అత్కుర్కపల్లి మొదలైన గ్రామాల ప్రజలకు రాళ్ళ, పోకలకు ఆధారంగా ఉంది, ఇక్కడ ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపకపోవడంవల్ల ఇన్ని గ్రామాల ప్రజలు అటు కరీంనగరం ఇటు హైదరాబాదీకు వెళ్ళ దానికి చాలా ఇబ్బందిగా ఉంది ఇతరత్రా ఈ గ్రామాల ప్రజల మొరాలకించి ఎక్స్‌ప్రెస్ బస్సులను ఒంటిమామిడివద్ద ఆపే ఏర్పాట్లు చేయవలసినదిగా ఆర్.టి.సి. అధికారులను, ఆర్ టి సి దాకా మా విజ్ఞప్తిని అందజేయాలని సమాచారశాఖ అధికారులను కోరుతున్నాం.

తుమ్కి యన్. నారాయణగౌడ్
గజవెల్లి, కాం

* * *

తెనాలి తాలూకాలో పంటలకు కొత్తవ్యాధి

అయ్యా!

పంటచేతికి వచ్చేరోజులలో పైరులకు ఒక కొత్తజాడ్యం వ్యాపిస్తున్నది. పేను, బంక పైరుకు తగిలి, పైరు ఎర్రబడి పొట్ట అవిసిపోయి పైరు కొన్నిచోట్ల కుమిలిపోయి ఒకవిధమైన వాసన వేస్తున్నది. పైరు కుమలకపోయినా వాసనవల్ల గొడ్లు గడ్డిని ముట్టుటలేదు. ఇతర జాడ్యాల వల్ల కొంత పంటనష్టముంది కాని యీ కొత్త జాడ్యంవల్ల పూర్తిగా నష్టం కల్గుతుంది. గడ్డి మీద నిస్థితి దాపురించింది

ఇది తెనాలి తాలూకాలో క్రాపల్లూరు, కావికంపాడు, తోపూరు పొంగుపాలెం గ్రామాల్లో కనబడింది.

కనుక ప్రభుత్వం అధికారులు వెంటనే చర్యకు పూనుకుని ఈ వ్యాధిని నిరోధించి పైరులకు సహాయం చేయాలి తెలాలి.

ఆర్. రామిరెడ్డి.
అధ్యక్షుడు.
డి. రామమోహనరావు.
కార్యదర్శి,
వ్యవసాయ సమాచార కేంద్రం.

* * *

అధ్యాపకులులేని పాఠశాల

అయ్యా!

మెదక్ జిల్లా శంకరంపేటలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ప్రమాణం తెలుగు గణితం హిందీ. చరిత్ర భూగోళం లో ధింపే ఉపాధ్యాయులు లేనందున తరగతులు నిర్వహించడుతున్నాయి తరచుగా ఉపాధ్యాయులను బదిలీ చేస్తున్నందున 11వ తరగతి విద్యార్థులు పరీక్షలు సాగక అయోమయ పరిస్థితిలో ఉన్నారు. ఈ విషయం అధికారుల దృష్టికి తచ్చినా లాభం లేకపోయింది పరిస్థితి త్వరలో మెరుగు పడగలదని ఆశిస్తున్నాము.

శంకరంపేట యస్. సిదియ్య
అధ్యక్షుడు, విద్యార్థి సంఘం

* * *

పర్లీలో ధాన్యంకొరత

అయ్యా!

పర్లీలో బియ్యంకొరత చాలా యున్నది రేషన్ షాపులో కూడ సరిపోవు బియ్యం లభించడంలేదు. దానికి తోడు ఇతర దుకాణాల్లోకూడ బియ్యం లేవు. రేషన్ షాపులో ప్రతిరోజు ఏదో ఒక తగవు జరుగుతునేఉన్నది షాపు వద్ద ప్రజలఅలజడి ఎక్కువగానున్నది ఇటి పరిస్థితులు ప్రజలను చాల పీడించుచున్నది. మున్సిపాలిటీవారు ఇంతవరకు ఏ చర్యను తీసుకొనలేదు

పర్లీ: యం లింగయ్య

భువనగిరి పురపాలక సంఘ వ్యవహారాలు

భువనగిరి అక్టోబర్ 27

ఈ నెల 25వ తేదీ "ఆంధ్రభూమి" మొదటి పేజీ అయిదవ కాలంలో భువనగిరి పురపాలక సంఘం కాలూకు వార్తలో కాలిజామాచేసినవారిలో శ్రీ డి పాపయ్య బదులు బి. భాగయ్య అని పొరపాటుపడినది ఇప్పుడు కాంగ్రెసుకు అయిదు స్థానాలు మాత్రమే ఉన్నాయి కాని ఆరు స్థానాలు అని పొరపాటు పడినది. పాఠకులుగమనించగ ప్రార్థన. (సంపాదకుడు)

ప్రజలందరికీ సుపోషకాహారం

మానవజాతిని పీడిస్తున్న ఈతిబాధలలో తుర్భాధ ప్రధానమైనది ప్రపంచ జనాభా 3000కోట్లలో సుమారు తరభాగం తు ఆకలి కు లోనవుతున్నారు ఈ శతాబ్ది ఆరుగురిలో ప్రపంచ జనాభా 600 కోట్లను మించగలదని అంచనా వారందరికీ తగినంత ఆహారం లభించాలంటే ప్రపంచంలో ఆహారోత్పత్తి మూడు రెట్లు పెరగాలి అడుగుదేశాల ప్రజల ఆహారంలో పోషకత్వం బహుస్వల్పంగా వుంది అందుచే వారిలో వ్యాధి నిరోధక శక్తి లేక అయిన ప్రమాణం తగ్గిపోతోంది శిశు మరణాల సంఖ్య కూడా హెచ్చుగానే వుంది ఆహారంలో పోషక పదార్థాలు తగుపాళ్ళలో లేకపోవడంవల్ల ఫ్రెంచి వారిలో మరి ఇంగ్లీషువారిలోనూ కంటె భారతీయులలోనే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా వుండి వివిధ రకాల వ్యాధులకు గురి అవుతున్నారు మారు అమెరికా, ఆఫ్రికా, సమీప ప్రాచ్యదేశాలలో కూడా యిదే పరిస్థితి పోషణశక్తి అధికంగాగల మేలిరకం ఆహారాన్ని భుజించడంవల్ల తిండిలో పంచదార వస్త్రి అనేక వ్యాధులను నివారించవచ్చు నని వైద్య నిపుణుల అభిప్రాయం అభివృద్ధి చెందిన దేశాలలో సుపోషకాహారం భుజించడం వల్లనే మరణాల సంఖ్య తగ్గింది ప్రజల ఆయుః ప్రమాణం హెచ్చింది ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం. జపానులో ప్రజలు సుపోషకాహారం తీసుకోవడం వల్లనే. వారు దృఢకాయులయ్యారు.

గత పదిహేనేళ్లుగా ప్రపంచఆహార వ్యవస్థపదుగుదేశాలతో ఆహారోత్పత్తిని పెంపొందించడానికి ఆహారంలో పోషణశక్తిని పెంపొందించడానికి కృషి సాగిస్తోంది ఈ లక్ష్యసాధన కి, తుర్భాధా నివారణోద్యమం ప్రారంభించబడింది

భారతదేశంలో త్వరితగతిని జనాభా పెరుగుతూ వుండడంతో ఆహారసమస్య మరింత క్లిష్టమయి ది ఆయితే భారతదేశంలో సమస్య తుర్భాధగాదు ఆహారంలో పోషకత్వపు విలువలను పెంపొందించడం మన ఆహారంలో కృషిధాన్యాలతో ప్రధానభాగం పోషణశక్తివిని అరోగ్యాన్ని పెంపొందించే పప్పు, కూరగాయలు పాలు పేరుకు పిట్ట పొట్టు తక్కువగా వున్నాయి ప్రజలతలసరి ఆదాయం కూడా తక్కువే దేశజనాభాలో నూరింట 70 వంతుల మంది గ్రామసీమల్లోనే వుంటున్నారు. ఆహారిగా వస్తున్న లోపపు అలవాట్లు వారిని అందుకల వారికి ఆరోగ్య సూత్రాలను ప్రబోధించి సుపోషకాహారం తీసుకునేట్లు వారిని ప్రోత్సహించవలసిన అవసరం వుంది

ఈ లక్ష్య సాధనకు తుర్భాధా నివారణోద్యమంక్రింద అనేకపథకాలు అమలుజరుగుతున్నాయి జాతీయ సహాయ సంఘ ఆక్స్‌ఫర్డ్ సంఘం గుజరాత్‌లో ఆనంద్ వద్ద ఒక పథకం నిర్వహణకుగాను కైరా జిల్లా సహకార పాల ఉత్పత్తి దార్ల సంఘానికి 8 03,000 డాలర్లు నిధులు యిచ్చింది ఈనెల 31వతేదీన భారత ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీ పథకానికి ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ పథకం అమలు జరగడంతో ఆ ప్రాంతంలో పాల ఉత్పత్తి రెట్టింపు అవుతుంది ఆ సంఘంలో పశువులైన దాదాపు రెండు వేల మందికి ఈ పథకం ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుంది

ఉత్తరప్రదేశ్‌లో జాబూగఢ్ వద్ద కోళ్ళ పెంపకం కేంద్రాన్ని నెలకొల్పి అభివృద్ధి చేసేందుకు తుర్భాధా నివారణోద్యమం ఆస్ట్రేలియా సంఘం 1,80,000 డాలర్ల విలువైన సామగ్రి అందజేస్తామని ప్రకటించింది

రెండు వేల ఎదువందల ఆడగొర్రెలు, 250 గొర్రెపిల్లలూ దిగుమతి చేసి గొర్రెలను అభివృద్ధిచేసి ఉన్ని పరిశ్రమను పెంపొందించడానికి పశుసంవర్ధక శాఖ కార్యక్రమము రూపొందించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలోవున్న గొర్రెల పెంపకం కేంద్రాలు, గ్రామాలలోని గొర్రెల అభివృద్ధి కేంద్రాలద్వారా ఈవిధాన్ని అమలుజరుపుతారు. న్యూఢిల్లీ లోండు తుర్భాధా నివారణ సంఘం అందునిమిత్తం 418 గొర్రెలను భారతదేశానికి పంపనున్నది. వాటిని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రపంస్థలకూ పంపుతారు అ

దక్షిణ రొడీషియాకు బ్రిటన్ హెచ్చరిక

స్వాతంత్ర్య ప్రకటనవల్ల తీవ్రపరిణామాలు తప్పవని వివరణ

(లండన్, అక్టోబర్ 27 రాయిటర్)

దక్షిణ రొడీషియాతనకుతానుగా స్వాతంత్ర్యం ప్రకటించుకోవడం కాపాటంగా ధిక్కరించడంతిరుగుబాటు జరపడమే అగాగలదని అలాంటి చర్యలకు పూనుకోవడం "రాజద్రోహమే" అని బ్రిటిష్ ప్రభుత్వం నేడు స్పష్టీకరించింది

దక్షిణ రొడీషియా స్వాతంత్ర్యం ప్రకటించడం తీవ్రపరిణామాలకు దారితీయగలదని బ్రిటిష్ ప్రధాని అధికారనివాసం నుండి వెలువడిన ప్రకటనలో హెచ్చరిక చేయడం జరిగింది.

తీవ్ర పరిణామాలను స్పష్టపరిచిన ప్రస్తుత కూడా దక్షిణరొడీషియా అవసరాన్ను గైకొనవలదని భావిస్తున్నట్టు ఆ ప్రకటన వివరించింది.

ఈ సమస్యను పరిష్కరించే నిమిత్తం ఈ వారాంతంలో లండన్‌కు రావలసిందని దక్షిణ రొడీషియా ప్రధాని జియాన్ స్మిత్‌ను ఆహ్వానించారు

తాను రాజీలేనని స్మిత్ సమాధాన మిచ్చాడు.

పూర్ణూరుఉపఎన్నికకు 9 నామినేషన్లు

అలహాబాద్, అక్టోబర్, 27 (పిటిఐ)

శ్రీమతి విజయలక్ష్మి పండిత్ మరణించిన పూర్ణూరు పార్లమెంటరీ ఉపఎన్నికకు రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ పాండే ఆమోదించారు.

ఢిల్లీలో 50 వేల మంది ఆంధ్రులు నివసిస్తున్నట్టు అంచనా

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 26

ఢిల్లీలోని ఆంధ్రుల అలవాటులను పరిస్తున్నారు. ఢిల్లీలో సుమారు 50 వేలమంది ఆంధ్రులు ఉండవచ్చునని [illegible] శ్రీ [illegible] రాజధానిలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఢిల్లీ ఆంధ్ర సంఘం సూచన కార్యవర్గం చేపట్టిన ప్రథమ కార్యం ఇది.

ఢిల్లీ నగరం ఎక్కువమంది ఆంధ్రులు నివసిస్తున్న వివిధ ప్రాంతాలను పేర్కొనుచూనట్లుగా విభజిస్తున్నట్టు ఆంధ్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొండా వెంకయ్య చెప్పారు.

కరోల్ బాగ్ ప్రాంతంలో ఎక్కువ మంది ఆంధ్రులు నివసిస్తున్నారు ప్రభుత్వోద్యోగులతోపాటు కొత్తగా నిర్మించిన రామకృష్ణపురం కాలనీలో కూడా ఎక్కువమంది ఆంధ్రులే నివసిస్తున్నారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ఆంధ్ర సంఘం శాఖలు, కాలనీ లేఖలు (ఆంధ్రుల వరకు మాత్రమే) సేకరించడంతోపాటు సాంఘిక, సాంస్కృతిక కార్యకలాపాలు కూడా నిర్వహిస్తున్నాయి

వచ్చేయేడు రాష్ట్రంలో గ్రామీణ నీటిసరఫరాకు 3.66లక్షలు కేటాయింపు

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ అక్టోబర్ 27

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1965-66 సంవత్సరానికి గ్రామీణ ప్రాంతాల నీటి సరఫరా పథకాలకు 3.66 లక్షలు కేటాయించాలని సంకల్పించింది.

ఈ కార్యక్రమాలకు 1964-65 బడ్జెటులో రు. 2 లక్షలు కేటాయించారు

తృతీయ ప్రణాళికలోని మొదటి మూడు సంవత్సరాలలో ఈ కార్యక్రమాలకు రాష్ట్రప్రభుత్వం రు. 15.8 లక్షలు వెచ్చించింది.

పోప్‌కు వ్యతిరేకంగా నల్లజండాల ప్రదర్శన జరపడానికి నిర్ణయం

బొంబాయి, అక్టోబర్ 27 (యు ఎన్ ఐ)

నవంబర్ 2వ జరుగనున్న ప్రపంచ క్రైస్తవ మహాసభలసందర్భంగా పోప్ ఇక్కడికి వచ్చినప్పుడు నల్లజండాలతో ప్రదర్శనం జరుపనున్నట్టు అఖిలభారత హిందూమహాసభ నేడొక ప్రకటన ద్వారా తెలియజేసింది.

బొంబాయిలోని మురికి పేటలలోకి క్రైస్తవ మతగురువులు వెళ్లి "దాబాలు" చేయడాన్నికూడా తమ పార్టీ వ్యతిరేకించగలదని హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ వి జి కేతకర్ పత్రికటించారు.

క్రైస్తవమత గురువులు పూనుకున్న ఈ కార్యక్రమం భారతజాతిని న్యూనపరచడానికి ఉద్దేశించినదని దబ్బు పెడజల్లి పేదప్రజలను కొనివేయజూస్తున్నారని ఆయన అన్నారు.

చెకోస్లోవేకియా, భారత దేశాలమధ్య వాణిజ్యం

ప్రేగ్ అక్టోబర్ 26 (పి.టి ఐ)

వచ్చే సంవత్సరం ఇండియా చెకోస్లోవేకియా దేశాలమధ్య వస్తు వినిమయానికి సంబంధించిన ప్రణాళికపై ఇండియా ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి, చెక్ ఉపమంత్రి శ్రీ కొహౌట్ మొన్న సంతకాలు చేశారు ఉభయ దేశాలమధ్య అమలులోఉన్న వాణిజ్యఒప్పందంలో భాగంగా ప్రస్తుత ఏర్పాటు జరిగింది.

దీపావళి పండుగకోసం కొత్త రకాలు వచ్చింది
* కొత్త రకాల చీరలు * వుల్స్, టెరిలీన్, కాటన్, మెట్టూరు మల్లు, లాంగ్ క్లాత్
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు కూడా మా వద్ద లభించును
రవీంద్ర
క్లాత్‌స్టోర్ స్టెయిన్‌లెస్ స్టీల్‌షాపు
అత్తాపూల్, రాజీవ్‌గాంధీ రోడ్, హైదరాబాద్

సిర్పూర్ ఎక్స్‌టెండ్
ప్రతిసారి వెనువెంటనే స్టార్టుకావడానికి


మీ స్థానిక ఏజెంటు:
ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు
శాఖలు: బెంగుళూరు, కోయంబత్తూరు, సికింద్రాబాద్

బ్రిటన్ ఆర్థికపరిస్థితి మెరుగుదలకు విల్సన్ సూచనలు

లండన్, అక్టోబర్ 27 (రాయిటర్)

బ్రిటన్‌కు తీవ్రసోపాధి కల్పించవలసిన బాధ్యత ప్రపంచానికిలేదని ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న రాత్రి టెలివిజన్ ప్రసారంలో అన్నారు

మానవ ప్రభుత్వం ప్రకటించి ఆర్థిక విధానాలతో సంతృప్తి చెంది అంతర్జాతీయ నిధులతోనే కాలం గడుపుతున్నాము" అని ఆయన అన్నారు

"ప్రపంచంలోని పెక్కు ప్రాంతాలనుండి ప్రత్యేకించి స్టర్లింగ్ నిధి నిల్వలు కల కామన్వెల్త్ దేశాలనుండి అమెరికా నుండి యూరప్‌లోని మిత్రదేశాల నుండి పొందుతున్న రుణాలతో కాలక్షేపం చేయడం జరుగుతున్నది" అని ఆయన వివరించారు.

కొత్త ప్రభుత్వం ప్రకటించిన చర్యల వల్ల మరికొంత సర్దుబాటుకు వీలు కలిగినా, యిలాగే కొనసాగడం అసాధ్యమని ఆయన అన్నారు.

శ్రీకాకుళంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబర్ 27

ఈనెల 24వ తేదీన ఇక్కడ శ్రీ రొక్కం లక్ష్మీనరసింహంగారి అధ్యక్షతన ఐక్యరాజ్యసమితి దినోత్సవం జరిగింది

ఐక్యరాజ్యసమితి ఆశయాలు కార్యక్రమం గురించి శ్రీ లక్ష్మీనరసింహం గారు వివరించారు ప్రపంచ శాంతి రక్షణకు ఐక్యరాజ్యసమితి ఉనికి అత్యావశ్యకమని ఆయన వివరించారు

శ్రీ వి. వి. ఎస్ చలపతిరావు తదితర విద్యార్థులు ఐక్యరాజ్య సమితిని గురించి జరిగిన చర్చాగోష్ఠితో పాల్గొన్నారు.

బిక్కనూరులో ఐక్యరాజ్యసమితి దినోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

బిక్కనూరు, అక్టోబర్ 27

ఈ నెల 24వ తేదీన ఇక్కడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి నారాయణ అధ్యక్షతన ఐక్యరాజ్య సమితి దినోత్సవం జరిగింది. ఐక్యరాజ్య సమితి కార్యక్రమాలను గురించి అధ్యక్షులు వివరించారు

భారత రైల్వేలకు 6 కోట్ల 20 లక్షల డాలర్లు అభివృద్ధిసంస్థ రుణం

అరిపరి వాటాలు. అజంజాహి 38-50 డి. బి ఆర్ 78-00 ఎమ్ ఎస్ కె 1-50, సిరి సిల్క్ 6-9, ఉస్మాన్ షాహి 46-50, సూర్యలక్ష్మి 10-00 ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 100-00 విస్కోస్ చెక్ నుయిల్స్ 60-00 తెలంగాణా స్పిన్నింగ్ 6-00. విస్కోర్ పేపర్ 12-00, కెమికల్ పొర్టుగ్యూటి కల్స్ 29-00 కెమికల్ ఫెర్టిలైజర్స్ 9-00, బయోకెమికల్ 3-61, రోలర్ ఫ్లోర్ 6-26, ఆసిబెస్టాస్ సిమెంట్ 27-00, పోటరీస్ 12-00, మోటెడ్స్ ఇండియా 6-00, టెక్సోనేట్స్ 109-50 తుంగభద్రా ఇండస్ట్రీస్ 9-81 అల్కెమ్ మెటల్ 12-25, వజీర్ సుల్తాన్ 32-00 నిజాంసుగర్ 60-00 కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 5-00, సింగరేణి 9-75.

ప్రిఫరెన్స్ వాటాలు:- వజీర్ సుల్తాన్ 7 శాతం 92-00, పవ్యమ్ సిమెంట్స్ 9.8 శాతం 100 00. ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 9 8 శాతం 100-00, సూర్యలక్ష్మి 9.5 శాతం 10-00. ఎస్ ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్. ఎస్. రైల్వే 6 శాతం 224-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణం 4 1/2 శాతం (1974 98-50. 4 1/4 శాతం (1970) 97-00 4 శాతం (1968) 97-00, (1971) 95-00, 4 3/4 శాతం (1976) 97-25. హైదరాబాదు స్టేట్ రుణం 4 శాతం (1967) 97-00, (1968) 97-00. విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 98-00.

నూనెగింజల మార్కెట్

హైదరాబాదు అక్టోబరు 27

వేరుశెనగనూనె వాయిదా ధరలు:- (డిసెంబరు) ప్రారంభం 18-60 ముగింపు 18-66

రెడి ధరలు:- అముదాలు 85-00 అముదం 17-75, వేరుశెనగ 90-00 వేరుశెనగ నూనె 20-25, వేరుశెనగ కేకు 29-25,

బొంబాయి మార్కెట్

మంగళవారం 27-10-1964

పెండి రెడి	263-00
పుదీన	89-00
పొదరపం	2700-00
కర్పూరం	32-00
రాగిముక్క	662-00
నీపం	315-00
తగరం	310-00
తుత్తునాగం	410-00

నూనెగింజలు రెడి

వేరుశెనగ పెద్దవి	—
నిజాం	—
కొరమాండల్ రెడి	48-00
అనిపె పెద్దవి	47-50
చిన్నవి	46-50
అముదాలు పెద్దవి	41-50
అముదాలు (మధ్యస్థ)	41-50
వేరుశెనగనూనె	20-50
అనిపెనూనె	20-50
అముదం (మొదటి)	19-80
అముదం (రెండవ)	17-70
కొబ్బరి నూనె	28-87
మిరియాలు	188-00
లవంగాలు	320-00

భారత నర్సుల సంఘం నిజామాబాద్ శాఖ వార్షిక సమావేశం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, అక్టోబర్ 27

శిక్షణపొందిన భారత నర్సుల సంఘం నిజామాబాద్ శాఖ సర్వసభ్య సమావేశం బ్రాంచి కార్యదర్శి శ్రీ డి. ఎస్. రెడ్డి అధ్యక్షత క్రింద జరిగింది.

మాతృభాషలో శిక్షణ పొందిన నర్సులను కూడా నర్సులుగా పరిగణిస్తున్నందుకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిని అభినందిస్తూ ఈ సమావేశంలో తీర్మానించారు.

కార్య నివేదికలో, తెలుగు భాషలో శిక్షణ పొందినప్పటికి, లేక ఇంగ్లీషు భాషలో వ్యాఖ్యానం లేకపోయినప్పటికి, తెలుగు భాషలో శిక్షణ పొందిన నర్సులను, మంత్రసానులుగా తగ్గించాలని ఇటీవల ప్రభుత్వం ఉత్తరువులను జారీచేసింది.

సీతాఫలమండిలో శ్రీ రామాలయం భవన నిర్మాణ సన్నాహాలు

కె ఎస్ నారాయణ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు

సికింద్రాబాద్ అక్టోబర్ 27

సీతాఫలమండిలో శ్రీ రామాలయం నిర్మించడానికై ఆలయ నిర్మాణ కమిటీ ఈక్రింది వారితో ఏర్పాటైనది.

అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు కె. ఎస్ నారాయణ, శాసనసభ్యుడు శంకరయ్య యం చంద్రయ్య, పరిధాన సంయుక్త కార్యదర్శులు సర్వశ్రీ పి. యాదవరావు, పి వి గోపాల్ రావు, వి శివరుపతిరావు, పద్మందర్ కార్యదర్శి శ్రీ కొండల తిరిహనుమంతరావు కోశాధికారి శ్రీ సోములు యాదవ్ సభ్యులు శ్రీ బి ఆనుమళ్ళ మాధవశర్మ ఆలయ నిర్మాణ కమి-కార్యనిర్వాహక వర్గసభ్యులు శ్రీయుతులు కృష్ణమూర్తి యం వి సుబ్రహ్మణ్యం యస్. అదిలింగం నందూరి శ్రీ రామారావు, జి నరసింహారావు ధర్మరాజు, జి శివరాజు, పి వి సత్యనారాయణ శివశంకరయ్య కుమ్మరిపోచయ్య యస్. మల్లారెడ్డి బి పాపయ్య, దేవుని మలయ్య, చిల్లర లక్ష్మీనారాయణ (గుంటూరు) జి రోశయ్య, నారాయణ.

వచ్చేనెల 9 న గుంటూరులో భారతీయ ఆదివాసుల మహాసభ

గుంటూరు అక్టోబర్ 27 పిటిఐ

అఖిలభారత ఆదివాసుల మహాసభ గుంటూరులో నవంబర్ 9 వ తేదీన జరుగుతుంది ఎ. ఐ సి సి సమావేశాలను పురస్కరించుకొని ఇక్కడికి వచ్చే కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె కామరాజ్ ఆదివాసుల మహాసభను ప్రారంభిస్తారు.

శ్రీ మొరార్జీదేశాయి మహాసభకు అధ్యక్షత వహిస్తారు భారతీయ ఆదివాసి సేవాసంఘం అధ్యక్షుడు శ్రీ యు ఎస్. ధేబర్ మహాసభలో నివేదికను సమర్పిస్తారు ఆదివాసుల సమస్యలను, చట్టరీత్యా వారికి సమకూర్చవలసిన హక్కులను కాలనీల స్థాపనను గురించి చర్చిస్తారు.

న్యాయవాది హత్య కేసు విచారణ ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, అక్టోబర్ 27

హైదరాబాదులోని న్యాయవాది వి విశ్వనాథం హత్యకేసులో విచారణ నిన్న ప్రారంభమైనది మేడ్చల్ కాలూరా లోగారం వాస్తవ్యులైన రామ్‌పేట బుచ్చయ్య రామ్‌పేట్ నరసింహా రామ్‌పేట్ భాగయ్య, రామ్‌పేట్ నరయ్య ఆల్వాల్ వెంకయ్య ఆనే నిందితులపై సికింద్రాబాద్ ప్రిన్సిపల్ సెషన్స్‌జడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి సమక్షంలో ఈ విచారణ ప్రారంభమైనది

ముగ్గురు హత్యకేసామనడం పరిశీలనీయమని నిందితుల తరఫున ఖండించారు

శ్రీ లక్ష్మీనరసయ్య అనే పట్టాదారు భూమిని ఈ నిందితులు కొలుకు తీసుకు సేద్యం చేస్తున్నారని ఈ కౌలును రద్దు చేయడానికి న్యాయస్థానంలోనికి వచ్చిన న్యాయవాది నహాయంతో పట్టాదారు చర్యలు గైకొనడంపట్ల నిందితులు ప్రాసిక్యూషన్ తరపున వాదిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం యస్ రాజలింగం అన్నారు భూమి అమ్మకానికి శ్రీ బయ్యతో ఒప్పందం కుదుర్చుకున్నారు ఈ భూమి విషయంలో ఆ న్యాయవాది జోక్యం చేసుకుంటూ తమకు అడ్డుగా ఉన్నారని నిందితులు అభిప్రాయ పడ్డారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పేర్కొన్నారు

లోగారం వచ్చి ఈ వివాదాన్ని పరిష్కరించవలసినదిగా మొదటి ముద్దాయి అర్ బుచ్చయ్య తన తండ్రితో పాటు హైదరాబాద్ వచ్చి ఆ న్యాయవాదిని కోరారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పేర్కొన్నారు గత ఆగస్టు రెండవ తేదీన గ్రామం వెళ్ళడానికి న్యాయవాది అంగీకరించాడు బుచ్చయ్యతోపాటు న్యాయవాది గ్రామం వెళ్ళారు కౌలు దారుల స్వాధీనం భూమిని అందరూ పదలి వేసే పక్షంలో పది లక్షల భూమి ఇవ్వడానికి సంసిద్ధంగా ఉన్నట్టు అర్ బుచ్చయ్యకు తెలిపారు ఈసూచనకు ముద్దాయి అంగీకరించ లేదు అయితే ఇస్తామన్న భూమి చూపమని కోరారు మీద పట్ట మొదటి ముద్దాయి బుచ్చయ్య బయ్యలతో పాటు విశ్వనాథం ఆ భూమి వద్దకు వెళ్ళారు

ఈ వివాదాన్ని తాలూకా పరిష్కరించవలసినదిగా కాళ్ళపై పడి పోలీసు స్టేషన్ నటిస్తూ న్యాయవాది కాళ్ళను బదవ ముద్దాయి ఆల్వాల్ వెంకయ్య గుండాలు దానితో న్యాయవాది అయినవిశ్వనాథంకిందపడ్డారు హత్యకు ఖుజాలు మొదటి ముద్దాయి పట్టుకున్నాడు కొడవలితో న్యాయవాదిపై ఆర్ నరసింహ దాడి చేసాడు న్యాయవాది విశ్వనాథం దానితో మరణించారని ప్రాసిక్యూటర్ పేర్కొన్నారు.

నిందితులలో ఒకరు బయ్యకనుకూడా పట్టుకున్నారు అయితే ఆయన పారిపోగలిగారు.

ఆర్. భాగయ్య ఆర్ బుచ్చయ్య ఆర్ నరసింహ ఆల్వాల్ వెంకయ్యలు విశ్వనాథాన్ని కొట్టి చంపారని మాలీ పటేల్ తోటి, పోలీస్ పటేల్ తోటి తాను చెప్పినని ముద్దాయిల న్యాయవాది శ్రీ సూర్యప్రకాశం ప్రాసిక్యూషన్ చేసిన వందేరృంలో సాక్షి బయ్య తెలిపారు హత్య సమయంలో తాను నిర్ఘాంతపోయానని మరో సాక్షి ఆయన సాక్ష్యం మిచ్చారు

న్యాయవాదులు శ్రీయుతులు సూర్యప్రకాశం యం. సత్యనారాయణరెడ్డి ముద్దాయిల తరపున శ్రీ యం యస్ రాజలింగం ప్రాసిక్యూషన్ తరపు వాదించారు న్యాయవాది శ్రీ అయ్యప్పన పండితులు కూడా ప్రాసిక్యూషన్ తరపున వాదించారు.

సెప్టెంబర్ ఆఖరుకు రక్షణనిధికి 59 కోట్లు

వసూలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27

న్యూఢిల్లీలోని జాతీయ రక్షణనిధి కేంద్ర భాండాగారానికి సమర్పించిన లెక్కల విభాగాలు సెప్టెంబర్ 30 వరకు మొత్తం రూ 59 14 కోట్లు వుంది దీనిలో పబ్లిక్ నుంచి రూ 28 లక్షలు యితర రాష్ట్రాలనుంచి రూ 63 లక్షలు వచ్చినవి

దీనితోడు సుమారు 20-815 తులాల బంగారం వుంది 28 99 803 గ్రాముల బంగారం బంగారపు ఆభరణాలు గూడా విలువగా లభించాయి

కృష్ణాజిల్లాలో రెండవ పంటకు నీరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ అక్టోబర్ 27

రాష్ట్రం, ప్రత్తి చెరకు పంటలకు కృష్ణాజిల్లాలో రెండవ పంటకు 2 9 లక్షల ఎకరాలకు నీటిని సరఫరా చేయాలని నేడిక్కడ జరిగిన రివెన్యూ పబ్లిక్ వర్క్సు శాఖలఉద్యోగుల సమావేశంలో నిశ్చయించారు సభకు కలెక్టరు శ్రీ అంజనీ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

ఈ జిల్లాలోని వరద బాధితులకు కౌలు వాయిదాగా రు. 6 లక్షలు రు. 3 లక్షలను గృహాలను కొన్నవారికి. గృహాలు దెబ్బతిన్న వారికి యివ్వబడుతుందని కలెక్టరు తెలిపారు. ఇంటికి రు. 20 నుంచి రు 50 వరకు యిస్తారు. జిల్లాలోని వరదవస్థాన్ని గురించి సబ్‌కలెక్టర్లు నేడిక్కడ పరిశీలిస్తారు.

ఉప్పల్ కలాన్‌లో సమితి దినోత్సవం

ఉప్పల్ కలాన్, అక్టోబర్ 27

స్థానిక జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యతన ఐక్య రాజ్యసమితి దినోత్సవం జరిగినది. ఈ గోష్ఠిలో పి. రామిరెడ్డి, ఎం చంద్రుడు టి. యాదగిరి అనే విద్యార్థులు పాల్గొన్నారు.

వక్తలు యు. లక్ష్మయ్య, శ్రీ అయిలయ్యలోని పాపయ్య గారాడుతూ ఐక్య రాజ్యసమితి తృతీయ ప్రపంచ యుద్ధమును తప్పించినదని అన్నారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి ఎస్. నరసింహాచార్యులు మాట్లాడుతూ ఐక్య రాజ్యసమితి సిద్ధాంతములను అతనాలు పాటించినపుడే ప్రపంచంలో శాంతి నెలకొనగలదని అన్నారు.

భువనగిరి

(ఆంధ్రభూమి విలేకరి)

భువనగిరి అక్టోబర్ 27

ఈనెల 24వ తేదీన భువనగిరిలో ఐక్యరాజ్యసమితి దినోత్సవ సందర్భంగా భువనగిరి పురపాలకసంఘ ఆవరణలో సమావేశం ఏర్పాటు అయినది. సమావేశానికి పురప్రముఖులు అధికారులు అనధికారులు హాజరయినారు ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెసు నాయకుడు శ్రీ వి. పురుషోత్తంరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీ యం. ప్రకాశ్ రావు శ్రీ ఈశ్వర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి స్థాపనోద్దేశం మన భారతదేశం నిర్వహించుచున్న పాత్రను గురించి వివరించారు. పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పి వెంకట నర్సయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసి [illegible]

గూడూరులో కాగితం పారిశ్రామిక సంఘానికి ప్రారంభోత్సవం

సంగారెడ్డి అక్టోబర్, 27 ఎఎన్ఎస్

మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ భాస్కర్ అలీఖాన్ ఈనెల 24వ తేదీన వర్షాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో కాగితం తయారీ పారిశ్రామిక సహకారసంఘాన్ని ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో జరిగిన సభకు తిలాపరిషత్ అధ్యక్షులు శ్రీ జగపతిరావు అధ్యక్షతవహించారు

గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికై ప్రభుత్వం కొంతధనాన్ని కేటాయించిందని యీ ధనాన్ని సక్రమంగా వినియోగించుకొని గ్రామాల అభివృద్ధి కృషి చేయాలని శ్రీ అలీఖాన్ ప్రజలనుద్దేశించారు

వర్షాపూర్ మండల సమితి అధ్యక్షులు శ్రీ జి వీరయ్య వాణిజ్య పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ మక్దూం మొహియుద్దీన్ మెదక్ జిల్లా పారిశ్రామికుల సంఘం కార్యదర్శి శ్రీ రంగయ్య ప్రభృతులు సభలో ప్రసంగించారు

గంగాధరలో గ్రామ లక్ష్మి శిక్షణ శిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, అక్టోబర్ 27

ప్రతిగ్రామంలో నుయింటింటికి సమాజాభివృద్ధి కార్యక్రమాలను విస్తరింపజేసే గ్రామీణ మహిళల జీవితంలో పరిమాణాన్ని తీసుకొని రావటానికిక్కడ శిక్షణపొందిన మహిళలు కృషిచేయాలని సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఎస్ వి నారాయణరావు ఈ నెల 21 గంగాధరలోని గ్రామలక్ష్మి శిక్షణ శిబిరంలో ఉపన్యసిస్తూ చెప్పారు భావి పౌరులకు దూరు రేఖలు దిద్దటంలో మహిళలు మిక్కిలి ప్రాధాన్యం వహిస్తున్నారని ఆయన వక్కాణించారు. మహిళా క్లబ్‌లు ఏర్పాటుచేయాలని ఆయన సూచించారు

ఈకార్యక్రమంలో బ్లాక్ అభివృద్ధిశాఖ అధికారి శ్రీ పాండురంగరావు, జిల్లా ప్రణాళికవనరుశాఖాధికారి పాలొన్నారు బాకు ముఖ్యసేవా వందన సమర్పణ చేశారు

బొంబాయి అగ్ని ప్రమాదాన్ని గురించి ప్రాథమిక విచారణ

బొంబాయి అక్టోబర్ 27 పిటిఐ

నిన్న మధ్యబొంబాయిలో అగ్ని ప్రమాదానికి గురయిన మూడంతస్తుల భవనాన్ని గురించి అగ్నిప్రమాదం జరగడానికి గురించి అగ్నిమాపకదళం వారు పోలీసులు నేడు ప్రాథమిక విచారణ ప్రారంభించారు.

అగ్ని ప్రమాదానికి గురయిన భవనాన్ని ఆనుకునివున్న గోడౌన్‌లోని లివ్ చేయబడిన రేడియోలాంటి రబ్బరు పైర్లు, అస్పత్రి ఫర్నిచర్, అమ్మకం వస్తువులు కాగితాలు రికార్డులు మంటలకు ఆహుతి అయినవి

విదేశాలకు పంపబడిందిన పోస్టల్ వ్యవహారాలను నిర్వహించే విదేశీ పోస్టాఫీసు భవనాలకు కూడా మంటలు వ్యాపించడంతో కొంత విదేశ టపా కూడా మంటలకు ఆహుతయింది.

ఈ మంటలు ప్రారంభమయినప్పుడు మామిన ఇద్దరు వ్యక్తులు ఈ ఘటన గురించి సాక్షుల చెబుతూ మంటలు వ్యాపిస్తున్నప్పుడు రబ్బరు పైర్లు లివ వినిన గదిలో మంచి ప్రేలుడు ధ్వని వినిపించినదని చెప్పారు

శాంతియుత ప్రయోజనాలకై అణుశక్తి వినియోగం

శిక్షణకోర్సును ప్రారంభిస్తూ డాక్టర్ భాభా ఉద్ఘాటన

బొంబాయి, అక్టోబర్ 27 పి. టి. ఐ

భారత అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ హెచ్ జె భాభా నిన్న ఇక్కడ రేడియో ఐసోటోపుల వుత్పత్తి వైద్యీకరణ. పరిశీలన, పరిశోధనలు సాగించటానికి ఏర్పాటుచేసిన శిక్షణ కోర్సును ప్రారంభిస్తూ అణుశక్తి శాంతియుత ప్రయోజనాలకోసం వినియోగించడానికికై అవకాశ మున్నదన్నారు.

"శిక్షణకోర్సు ఫలితంగా మీమీ దేశాలలో అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకోసం వినియోగించడం సాధ్యం కాగలదని" శిక్షణ పొందుతున్న వారినుద్దేశిస్తూ ఆయన అన్నారు

ఈ శిక్షణ కోర్సులో ఆసియా ఆఫ్రికా, దక్షిణ అమెరికా దేశాలకు చెందిన శాస్త్రజ్ఞులు పాల్గొంటున్నారు

"స్విమ్మింగ్ పూల్" రియాక్టర్ "అప్సర" మొదలుగాగల అనేక అణుశక్తి ప్రయోజనాలను ఇండియా సాధించగలిగింది కనుకనే ఈ శిక్షణ కోర్సు ఇక్కడ ఏర్పాటు చేయడం సాధ్యపడిందని శ్రీ భాభా అన్నారు

స్మిత్ ప్రభుత్వ వైఖరికి రొడీషియా ఆఫ్రికన్ నాయకుల మద్దతు

సాలిస్బరీ, అక్టోబర్ 27 (రాయిటర్)

ప్రస్తుత రాజ్యాంగంక్రింద స్వాతంత్ర్యం పొందాలన్న ఇయాన్ స్మిత్ ప్రభుత్వ వైఖరిని రొడీషియా ఆఫ్రికన్ నాయకులు [illegible]

సింహళంనుండి వచ్చే శరణార్థులకు కూడా ఆంధ్రలో ఆశ్రయం

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ అక్టోబర్ 27

ఇటీవల సింహళం నుండి వచ్చిన శరణార్థులలో కొంతమంది తమిళనాడులో నివసించే వారు. వారిని తమిళనాడుకు కాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పంపించవలసి రావచ్చు

భారత దేశంలో ప్రధానుల మార్పు పర్యవసించి జరుగుతున్న చర్చలవల్ల పౌరసత్వంలేని భారతీయులను సిలోన్ నుంచి రప్పించటం ఆలస్యమైనట్లు మద్రాసు రాష్ట్రంలో వేగాన్ శరణార్థులు ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ నిర్వాసితులకు ఆశ్రయం కల్పించాలనీ, అక్కడ మద్రాసు రాష్ట్రంలో వేగ మొత్తం శరణార్థులకు వసతి కల్పించటం సాధ్యంకాదని మద్రాసు రాష్ట్రం కేంద్రానికి తెలియజేసింది.

ఈ శరణార్థులలో చాలా మంది తమిళం మాతృభాష. కాబట్టి ఈ శరణార్థులందరు మదరాసు రాష్ట్రాన్నే కోరగలరనీ వీరి సమయిన మద్రాసు రాష్ట్రం మాత్రం యీ మొత్తం భారాన్ని తాను భరించలేనని కేంద్రానికి తెలియ జేసింది

టైపిస్టు తొలగింపు ఉత్తర్వును రద్దుచేస్తు హైకోర్టు తీర్పు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27

సంగారెడ్డి రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో టైపిస్టుగా పని చేస్తున్న కె జగన్నాథం తనను ఉద్యోగం నుండి తొలగిస్తూ కార్యాలయ జిల్లా కలెక్టర్ 1962 ఫిబ్రవరి వాల్గవ తేదీన జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ దావాలు చేసిన రిట్ పిటిషన్ ను న్యాయమూర్తి శ్రీ గోపాల కృష్ణన్ నాయర్ ఆమోదించారు

దరఖాస్తు దారుడు 1955 లో ఎస్ ఎస్ ఎల్ సి పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు మినిస్టీరియల్ పరీక్షలు, పరీక్షలు కమిషన్ నిర్వహించిన పరీక్ష పాసయ్యారు 1962 జనవరి 12 వ తేదీన ఆయనను సంగారెడ్డి రెవిన్యూ డివిజనల్ ఆఫీసులో టైపిస్టుగా నియమించారు.

టైప్ రైటింగ్‌లో దరఖాస్తు దారుడికి సరిగా అర్హతలు లేవనే కారణం కలెక్టర్ తన ఉత్తర్వుద్వారా దరఖాస్తు దారుని సెలక్షన్ ను రద్దు చేయాలని తలంచారు.

సెక్షన్ సర్వీస్ కమిషన్ పరీక్షకు హాజరవడానికి అనుమతించి, సెలక్షన్ చేసి రెండు సంవత్సరాలపాటు ఉద్యోగంలో ఉంచడంద్వారా, అర్హతలు లేనప్పటికి పాసుకాని తనను ఉద్యోగంనుండి తొలగించే పక్షాన్ను ప్రభుత్వం కోల్పోయిందనీ దరఖాస్తుదారు వాదించారు.

హైకోర్టు దరఖాస్తు దారుని వాదనను ఆమోదించి, కలెక్టర్ ఉత్తర్వును రద్దుచేసింది.

దరఖాస్తు దారుని తరపున శ్రీ పి.ఎ. చౌదరి శ్రీమతి పి కాంతమ్మ వాదించారు ప్రభుత్వం తరపున గవర్నమెంటు ప్లీడర్ పోతరాజు వాదించారు.

అంతర్జాతీయ శాంతిదళ స్థాపనకు అట్టావాలో సమావేశం

ఇండియాతోసహా 17 దేశాలు పాల్గొనే సూచన

అట్టావా అక్టోబర్ 27 ఎ.యఫ్ పి

అంతర్జాతీయ శాంతిదళం కింద కొత్త సంస్థ సమావేశం ఆలోచన జరపటానికిక్కడ నేడు ఇక్కడ జరిగే సమావేశంలో పాల్గొనటానికి ఇండియా, దెహ్రాడున్, ఫిన్లాండు, మలేసియా నార్వే, పాకిస్తాన్, స్వీడన్‌లతోకూడా కలిసి 17 దేశాలు అంగీకరించినాయని నిన్నటి రోజున విదేశాంగమంత్రి పాల్ మార్టిన్ కామన్స్ సభలో చెప్పారు.

నవంబర్ 2వ తేదీనుండి 6 వరకు జరిగే ఈ సమావేశంలో సాంకేతికసమస్యలను మాత్రమే పరిశీలిస్తారని, రాజకీయ సమస్యలను చర్చించరని మార్టిన్ పేర్కొన్నారు.

ఢిల్లీలో అంతరాతీయ ప్రమాణాల సంస్థ సమావేశం

న్యూఢిల్లీ అక్టోబర్ 27

అంతర్జాతీయ ప్రమాణాల సంస్థ సమావేశానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ న్యూఢిల్లీలో నవంబర్ 2వ ప్రారంభోత్సవం జరుపుతారు. ఈ సమావేశం రెండు వారాలపాటు జరుగుతుంది

ఆసియాలో ఈ సమావేశంజరగడం యిదే మొదటిసారి. భారత ప్రమాణాల సంస్థ భారత ప్రభుత్వం సహాయ సహకారాలతో ఈ సమావేశం యేర్పాటు చేయబడుతున్నది. అంతర్జాతీయ ప్రమాణాల సంస్థలో సభ్యత్వంగల 50 దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటారు

భారతదేశం ప్రత్యేకంగా శ్రద్ధచూపే వ్యవసాయ వనులులు ఉక్కు, రబ్బరు మొదలైనట్టి వస్తువులకు ప్రమాణాలను నిర్ణయించడం తదితర విషయాలను గురించి యీ సమావేశంలో చర్చిస్తారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలలోని విజ్ఞాన శాస్త్రవేత్తలూ, సాంకేతిక నిపుణులూ ఇంజనీర్లూ మొదలైనవారితో భారతీయ విజ్ఞానశాస్త్రవేత్తలూ సాంకేతికనిపుణులూ, ఇంజనీర్లూ వివిధ విషయాలనుగురించి చర్చించటానికి ఈ సమావేశంవలన అవకాశం కలుగుతుంది.

మేనేజింగ్ ఏజెంట్ల పద్ధతి రద్దు చేసే సమస్యపై పరిశీలన

కృష్ణమాచారి సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (పి. టి ఐ.)

మన్చరంగా వెలంకొన్న పరిశ్రమలలో మేనేజింగ్ ఏజెంట్ల పద్ధతిని ప్రవేశపెట్టి రద్దుచేసే విషయాన్ని గురించి కంపెనీ లా బోర్డు పరిశీలించాలని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి సూచించారు.

వచ్చే సంవత్

దారుస్సలామ్ కేసులో రజ్వీ సాక్ష్య సేకరణకు పాక్ అనుమతి నిరాకరణ

హైదరాబాద్ అక్టోబర్ 27 (ఎ ఎస్ ఎస్)

దారుస్సలామ్ కేసులో రజాకార్ నాయకుడు వయ్యద్ కాసిమ్ రజ్వీ పాకిస్థాన్‌ని రిజార్డు చేసుకొనే సౌకర్యం కల్పించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిరాకరించింది

ఫస్ట్ అడిషనల్ చీఫ్ జడ్జి శ్రీ యం రామమూర్తి సమక్షంలో ఈ కేసు పై విచారణ జరుగుతున్నది

ఈ కేసులో వాదిస్తున్న న్యాయవాది అకస్మాత్తుగా న్యాయస్థానానికి గైర్హాజరు కావడం వల్ల ఈ కేసు విచారణ వాయిదా పడింది.

గంగలపల్లి వద్ద విమానం కూలి పైలట్ మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 27

మెదక్ జిల్లా గంగంపల్లి వద్ద పరిధిలో నిన్న ఒక విమానం కూలిపోగా, పైలట్ మరణించారు.

కూలిపోయిన విమానం విమానంలో శిక్షణ ప్రయాణికుడని భావించబడుతున్న పైలట్ మృతదేహం నిన్న ఉదయం 11 గంటలకు పరిధిలోపల కనిపించిందని పోలీసు అధికారి సమాచారం అందింది. ప్రమాదానికి గల కారణాలు తెలియడంలేదు.

నేడే చూడండి

విజయవాడ నాగేశ్వరరావు

దొగడు మూతలు

బసంత్ — హైదరాబాద్

3 ఆటలు: 2-30 6-15, 9-30

12వ సంయుక్త వారం!

నేడే చూడండి! ఆర్.ఆర్.పిక్చర్స్

సభాష్ సూరి

నటీ నటులు

యన్.టి.రామారావు-కృష్ణకుమారి

రాజనాల-రమణారెడ్డి-జగ్గయ్య-గిరిజ

కళ్యాణజి-ఆనంద్జి-యస్.మూర్తి

కథ-మాటలు-పాటలు ఆత్రేయ

సంగీతం-పెండ్యాల నాగేశ్వరరావు

ప్రభాత్ సెలెక్ట్ హైదరాబాద్ కోఠీ

షోలు 3 ఆటలు 2-15 6-00 9-30

అభివృద్ధి మండలి సమావేశం

(1వ పేజీ తరువాయి)

అనేక ఖర్చులదృష్ట్యా రాష్ట్రాలు అదనపు వనరులను సమకూర్చు వడం కష్టమని ముఖ్యమంత్రులు భావించినట్టు తెలుస్తున్నది

పెద్ద ప్రాజెక్టులను కేంద్రం స్వీకరించాలని నిర్ణయం

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులను కేంద్రప్రభుత్వం స్వయంగా నిర్మించాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రులు ఆమోదించినట్టు తెలుస్తున్నది అయితే మండలి ఇందుకు సంబంధించిన వివరాలు తెలియలేదు

ప్రధాని ప్రసంగం

వసతులమిలులను నిమెంట్, మందు కర్మాగారాలను ప్రభుత్వమే నెలకొల్పడం అవసరమని శ్రీ లాల్ బహదూర్ తమ ప్రారంభోపన్యాసంలో సూచించారు

అప్పుడే ఇటీవలి ప్రజలు ఎదుర్కొంటున్న అవసరాలు వస్తువులకొరతలు తీరుతాయని అన్నారు. అటువంటి పరిశ్రమలు స్థాపించుకునే అవకాశాలు ఏర్పడ మేగాక, తద్వారా ఉద్యోగావకాశాలు ఏర్పడగలవని కూడా అన్నారు

ప్లానింగ్ కౌన్సిల్ ఏర్పాటుకు యోచన

శాశ్వత ప్రాతిపదికపై ప్లానింగ్ కమిషన్‌కు సహాయపడ డానికి నేషనల్ ప్లానింగ్ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని కూడా మేము ఆలోచిస్తున్నాం అని ప్రధాని చెప్పారు.

శాస్త్రజ్ఞులు ఇంజనీర్లు, ఆర్థికశాస్త్రవేత్తలు ఇతరనిపుణులతో కూడుకున్న ఇటువంటి అడిషనల్ సంస్థలు చాలా ప్రయోజనకారులు కాగలరని ఆయన అన్నారు

దీనిఉద్దేశ్యం మరోసారి సంస్థను ఏర్పాటు చేయడంకాని, అప్పుడప్పుడు ఒకటి రెండు రోజుల సమావేశాలు జరిపే సంస్థను కాని ఏర్పాటు చేయడంకాదని, ఇది ప్రణాళికకు సంబంధించిన పనులను చేయించడానికి ఉద్దేశించినదని ఆయన అన్నారు.

దీనిని నేషనల్ ప్లానింగ్ కౌన్సిల్ అనాలని, దీనిలో 15 మంది 20 వరకు సభ్యులు ఉండాలని సంకల్పించడం జరిగినది పానింగ్ కమిషన్ డిప్యూటీ చైర్మన్ దీనికి చైర్మన్‌గా ఉంటారు,

బాల్య ప్రణాళిక పెట్టుబడి

[illegible] గురించి [illegible] సమావేశంలో ఆమోదించిన [illegible] ప్రతిపాదనకు సాధ్యమైనంతవరకు జీవితాన్ని మెరుగుపరచేందుకు ఇవ్వగలుగుతున్నప్పటికీ వేగం తగ్గకుండా చూడాలని అన్నారు.

దేశలక్ష్యంగా అంగీకరించబడినపోషణ విజయం ఉద్దేశం ప్రణాళిక రచనగా అవగాహనగా పెరగాలనేకాక శాస్త్రీ అన్నారు. ఇకముందుకూడా ఆర్థికాభివృద్ధికి భారీపరిశ్రమలు వెన్నెముకగా ఉంటూ నే ఉంటాయి. అట్టి యంత్రాలు పెద్ద ప్రమాణంలో ఉత్పత్తి కావాలి భారీ పరిశ్రమలో పెట్టిన పెట్టుబడికి వీలైనంత తక్కువ కాలంలో వీలైనంత ఎక్కువ ప్రతిఫలం లభించేటట్టు జాగ్రత్త వహించవలసి ఉంటుంది కాబట్టి ప్రణాళికలో భారీపరిశ్రమలకు సంబంధించిన పథకాలు అని సాధించిన అభివృద్ధి ప్రాతిపదికగా ఉంటాయన్నారు. అప్పుడే ప్లానింగ్ అతి సహజంగాను, అతి సిద్ధంగాను ఉండగలదని ఆయనఅన్నారు

ఎ. సి. ప్రకటన

(1వ పేజీ తరువాయి

దవపు విద్యుచ్ఛక్తి శాఖ మాన్యవడ [illegible] రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ తో సంభాషించిన మీదట విశ్వాసం కలిగినట్టు ఆయన ప్రకటించారు

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ సహకారంతో నిర్మితమౌతున్న రామగుండం ధర్మల్ కేంద్రం పురోగతికి అవరోధం కలగడానికి గల కారణాన్ని వివరిస్తూ ఈపథకంకింద జరిగిన పర్యాట్లపై అమెరికన్ సాంకేతిక నిపుణుడు పెక్కు అభ్యంతరాలు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. మన నిపుణులు ఇంతవరకు జరిగిన నిర్మాణాలు ప్రత్యేకించి ఎయిర్ కూలింగ్ టవర్ నిర్మాణాన్ని ఆమోదించారని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు కూడా ఆమోదించారని ఆయన అన్నారు. 1966 డిసెంబర్ నాటికి యూనిట్ పరికరాలను అమర్చడం ముగిసి విద్యుదుత్పాదన ప్రారంభం కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

అమెరికా సహాయక సంస్థ నిధించిన పెక్కు పరతులకారణంగా ఈ పథకం కేంద్ర ప్రత్యేకించి కాము మూడించిన నిపుణులే నియమించ లని వారు పట్టుదల చూపుతున్నందున లభించవలసిన అంత ప్రయోజనకరంగా ఉండి లేదని ఆయన అన్నారు. అమెరికన్ నిపుణులు ఇంతవరకు జరిగిన నిర్మాణాలు ప్రత్యేకించి ఎయిర్ కూలింగ్ టవర్ నిర్మాణాన్ని ఆమోదించారని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు కూడా ఆమోదించారని ఆయన అన్నారు. 1966 డిసెంబర్ నాటికి యూనిట్ పరికరాలను అమర్చడం ముగిసి విద్యుదుత్పాదన ప్రారంభం కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

అమెరికా సహాయక సంస్థ నిధించిన పెక్కు పరతులకారణంగా ఈ పథకం కేంద్ర ప్రత్యేకించి కాము మూడించిన నిపుణులే నియమించ లని వారు పట్టుదల చూపుతున్నందున లభించవలసిన అంత ప్రయోజనకరంగా ఉండి లేదని ఆయన అన్నారు. అమెరికన్ నిపుణులు ఇంతవరకు జరిగిన నిర్మాణాలు ప్రత్యేకించి ఎయిర్ కూలింగ్ టవర్ నిర్మాణాన్ని ఆమోదించారని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు, కూడా ఆమోదించారని ఆయన అన్నారు. 1966 డిసెంబర్ నాటికి యూనిట్ పరికరాలను అమర్చడం ముగిసి విద్యుదుత్పాదన ప్రారంభం కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

అమెరికా సహాయక సంస్థ నిధించిన పెక్కు పరతులకారణంగా ఈ పథకం కేంద్ర ప్రత్యేకించి కాము మూడించిన నిపుణులే నియమించ లని వారు పట్టుదల చూపుతున్నందున లభించవలసిన అంత ప్రయోజనకరంగా ఉండి లేదని ఆయన అన్నారు. అమెరికన్ నిపుణులు ఇంతవరకు జరిగిన నిర్మాణాలు ప్రత్యేకించి ఎయిర్ కూలింగ్ టవర్ నిర్మాణాన్ని ఆమోదించారని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖల మంత్రి డాక్టర్ కె. యల్. రావు, కూడా ఆమోదించారని ఆయన అన్నారు. 1966 డిసెంబర్ నాటికి యూనిట్ పరికరాలను అమర్చడం ముగిసి విద్యుదుత్పాదన ప్రారంభం కాగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు

రేపు కార్మికుల వేజ్ బోర్డు నియామకంపై త్వరలో అధికార ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (పి. టి. ఐ.)

రేపు కార్మికుల వేతనాల నిర్ణయానికై త్వరలో వేజ్ బోర్డునియామకంపై అధికార ప్రకటన వెలువడుతుంది.

కేంద్ర కార్మికమంత్రి ఏర్పాటుచేసిన కైపేక్షత సమావేశంలో నేడు నిర్ణయం జరిగింది.

కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరైనారు.

శ్రీ యల్. పి. సాహే ఈ వేజ్ బోర్డుకు అధ్యక్షులుగా నియమించబడ నున్నట్టు తెలుస్తున్నది.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చించే విదేశీ వ్యవహారాల తీర్మానం రచనకు కమిటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (పి.టి.ఐ.)

అంతర్జాతీయ వ్యవహారాలపై ఎ ఐ సి సి గుంటూరు సమావేశంలో చర్చించే ముసాయిదా తీర్మానంలోని మౌలికాంశాలను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు ఆమోదించింది.

ముసాయిదా తీర్మానం రచనకై ప్రముఖులు స్వరణ్ సింగ్ పై చవాన్, కృష్ణమీనన్ పెద్దలుగా ఉప సంఘాన్ని నియమించారు. నవంబర్ 7వ తేదిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గుంటూరులో సమావేశమై ముసాయిదా తీర్మానాన్ని చర్చిస్తుంది.

శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే అణుశక్తి వినియోగం శాంతియుత సహజీవనం, అలీన విధానాలలో విశ్వాసాన్ని ఈ తీర్మానం పునరుద్ఘాటిస్తుంది

కైరో అలీనదేశాల్యాల సభ తీర్మానాలనుకూడా ఈ తీర్మానం సమర్థిస్తుంది

అంతర్జాతీయ వ్యవహారాలపై విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ సూచించారు పరిస్థితిని ఆయన సమీక్షించారు

చైనా అణ్వస్త్ర పరీక్షను, సోవియట్ నాయకత్వ మార్పులను ఆయన ప్రస్తావించినట్టు తెలుస్తున్నది

చైనా అనుసరిస్తున్న అణ్వస్త్ర విధానంవల్ల కలిగే పర్యవసానాలను ఆయన వివరించారు. సోవియట్ నూతన నాయకత్వం ఇండియాతో స్నేహ సంబంధాలను పటిష్టం చేయదానికై కృషి చేయగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరిచారు.

శ్రీ కృష్ణమీనన్, శ్రీ అజీత్ ప్రసాద్ జైన్ చర్చలో పాల్గొన్నారు

ఆహార పరిస్థితిపై ముఖ్యమంత్రుల సమావేశం చర్చలు ముగియనందున తీర్మానాన్ని గుంటూరులో సమావేశమైనప్పుడే వర్కింగ్ కమిటీ పరిశీలిస్తుంది

అవధికార తీర్మానాలను వర్కింగ్ కమిటీ పరిశీలించింది

పట్టణాలలోని వారి ఆదాయం, ఆస్తులపై గరిష్ఠ పరిమితి విధింపు మంత్రులనైతిక నియమావళిపై తీర్మానాలు చర్చకు రావచ్చు.

మెహతా సూచన

(1వ పేజీ తరువాయి)

సూచించారు.

కొన్ని ఇబ్బందులున్నప్పటికీ కాలుగవ ప్రణాళిక వ్యవసాయరంగం ఉండడం అవసరమని ఆయనఅన్నారు గడచిన రెండు మూడు సంవత్సరాలుగా మనఅభివృద్ధి కష్టతరమైనదనీ అగ్రమిలం [illegible] ఆ ఇక్కట్లన [illegible] విస్మరించరాదనీ, మనం సాధించిన అభివృద్ధి పొటలాన్ని తక్కువగా అంచనా వేయరాదనీ ఆయన అన్నారు ఆర్థిక వ్యవస్థ ని సరిగ్గ దశను చేరుకొన్నదని ఆయన అన్నారు

ప్రజల ప్రక్రియాపథకాలను గరిష్ఠ పరిమితి మేరకు తీర్చ జానికి తగినట్టుగా కాలుగవ ప్రణాళికను రూపొందించడం జరిగినట్టు ఆయన వివరించారు వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరగుతుందనీ దైనందిన వస్తువులు సమృద్ధిగా లభించేందుకు తగినట్టు ఉత్పత్తిని పెంపొందించ గలమని ఆయన అన్నారు.

కాలుగవ ప్రణాళికలో లోటు చారి ద్రవ్య విధానాన్ని అనుసరించడం జరగలోదనీ ద్రవ్యోల్బణం తీవ్రం కాకుండా నిరోధించే రీతిలో పథకాలను రూపొందించి అమలు జరప వలసి ఉన్నదని ఆయన అన్నారు.

నేడే చూడండి

శ్రీ నేషనల్ ఆర్ట్ థియేటర్స్

బభ్రువాహన (అర్జున- బభ్రువాహన యుద్ధం)

ఎన్ టి రామారావు శాంతారావు రేలంగి రమణారెడ్డి ఎస్ వి రంగారావు ఎస్ వరలక్ష్మి విజయలక్ష్మి గిరిజాపతి రచన దర్శకత్వం సముద్రాల

సాగర్ — హైదరాబాద్

రాజేశ్వర్ — సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30 6-00 9-30

రామా వెంకటలక్ష్మి

వరంగల్ అమ్మలు

ప్రభాత్ — నిజాము కాలేజ్

— ఎస్ ఎస్ ఎ వి రిలీజ్ —

గౌరవ మెజిస్ట్రేటు పదవులకు నగర కార్పొరేషన్ సభ్యులు ఇద్దరి రాజీనామా

హైదరాబాద్ అక్టోబర్ 27 (యు ఎస్ ఐ)

గౌరవ మేజిస్ట్రేట్లుగా నియమితులైన ఇద్దరు నగర కార్పొరేషన్ సభ్యులు నగర కార్పొరేషన్‌లో తమ సభ్యత్వాన్ని కొనసాగించే సమస్య హైదరాబాద్‌లో నగర మునిసిపల్ కార్పొరేషన్ సమావేశంలో నేడు తీవ్ర చర్చకు వచ్చింది

గౌరవ మేజిస్ట్రేట్లుగా ప్రమాణ స్వీకారం చేయడంతోటే కాంగ్రెస్ సభ్యులైన శ్రీ నరసింహారావు శ్రీమతి ఖదీజా అలీమ్ ఖుంద్ మిరి ఇద్దరూ కార్పొరేషన్ సభ్యత్వాన్ని కొల్పోయారని ప్రతిపక్ష సభ్యులు తమ వాదాన్ని కొనసాగించారు.

ఈ విషయంపై వ్యాయసలహా కోరి నట్టు మేయర్ వివరించారు

ఆ ఇద్దరు సభ్యులు గౌరవ మేజిస్ట్రేట్ పదవులకు రాజీనామా [illegible] నేటి సమావేశంలో ఈ విషయంపై చర్చకు శ్రీ గోస్వామి శ్రీ పద్మనాభస్వామి ప్రభృతులు యత్నించగా ప్రత్యేక సమావేశంలో ఈ అంశంపై చర్చ జరగవలదని మేయర్ రూలింగ్ ఇచ్చారు.

కాము అత్యంతరం తెలుపుతున్న ఇద్దరు సభ్యులు సభలో ఉండటంపట్ల నిరసన తెలుపుతూ ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ జరిపారు.

హైకోర్టులో రిట్ కొట్టివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27

గౌరవ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్లుగా నియామకమైన కార్పొరేటర్లు నగర కార్పొరేషన్ సభ్యులిద్దరు కార్పొరేటర్లుగా కొనసాగ వీలులేదని పేర్కొంటూ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను కొట్టివేస్తూ, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 86వ సెక్షన్ ఒకటవ పేరాకింద ఈ విషయంలో ఏ చర్యగైకొనేది త్వరలో నిర్ణయించాలని నగర మున్సిపల్ కమిషనర్ మరియు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ న్యాయరీ నేడు ఆదేశించారు.

కార్పొరేషన్ సభ్యులైన శ్రీ కె. పి నరసింహారావు. శ్రీ మతి ఖదీజా అలమ్ ఖుంద్ మిరి ఉభయులూ గౌరవ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్లుగా నియమకమైనట్టు గత ఆగస్టు 27 వ తేదీన గెజిట్‌లో ప్రకటించారని. ఆ వాదే వారు ఇద్దరూ ఆ పదవులు స్వీకరించారని అందువల్ల వారు కార్పొరేషన్ సభ్యత్వం కోల్పోయారని పేర్కొంటూ సంయుక్త సోషలిస్టు పార్టీ నగర శాఖ కార్యదర్శి శ్రీ నీలకంఠ సింగ్ అప్పారి రిట్ పిటిషన్ దాఖలు చేసారు.

ఆ పిటిషన్ కొట్టివేస్తూ న్యాయమూర్తి పైవిధంగా కమిషనర్ ను ఆదేశించారు.

కార్పొరేషన్ సభ్యులకు ప్రభుత్వోద్యోగాలు చట్ట విరుద్ధం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 27

"రాజ్యాంగానికి విరుద్ధంగా" గౌరవ మేజిస్ట్రేటు పదవులను స్వీకరించినట్టి, ఎన్నికైన ప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేయాలని నేడు ఇక్కడ జరిగిన సమావేశంలో రాష్ట్ర సెడ్యూల్డు జాతుల సంఘం అధ్యక్ష కార్యదర్శి శ్రీ వి. ఎం. రామమూర్తి వక్కాణించారు.

కార్పొరేషన్ సభ్యుడు గాని, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యుడుగాని ప్రభుత్వోద్యోగం స్వీకరించకూడదని భారత రాజ్యాంగం విధిస్తుందని శ్రీ రామమూర్తి పేర్కొన్నారు. గౌరవ మేజిస్ట్రేటు పదవి కూడా ఒక ప్రభుత్వోద్యోగమేనని ఆయన చెప్పారు

పొందూరు అసెంబ్లీ ఉపఎన్నికలో నాలుగు నామినేషన్లు దాఖలు

హైదరాబాద్, అక్టోబర్ 27 ఎ ఎస్ ఎస్

శ్రీకాకుళంజిల్లా పొందూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగనున్న ఉపఎన్నికలో పోటీచేయదానికి శ్రీ కాపేట వారాయణ (స్వతంత్ర) శ్రీ కొత్తపల్లి నరసింహారావు (కాంగ్రెస్) శ్రీ కొన్ను సింహాచలం (ఇండిపెండెంట్) తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

నామినేషన్ పత్రాలు [illegible] చేయడానికి ఆఖరు గడువుగా 24వ తేదీని నిర్ణయించడం జరిగింది నామినేషన్ పత్రాల పరిశీలన నిన్న పూర్తి అయినది. నామినేషన్ల ఉపసంహరణకు నుదిగడువు అక్టోబర్ 29వ తేదీ అయి వున్నది

పొందూరు నియోజకవర్గం నుండి అసెంబ్లీకి ఎన్నికైన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కొత్తపల్లి పున్నయ్య జిల్లా పెద్దన్న జడ్జిగా నియమితులైన కారణాన ఆయన తమ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినందున ఈ ఉపఎన్నిక జరుపవలసిన అవసర మేర్పడింది

కరాచి క్రికెట్ టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్-28

కరాచి, అక్టోబర్ 27 (పి. టి. ఐ)

పాకిస్తాన్ - ఆస్ట్రేలియాల మధ్య ఇక్కడ జరుగుతున్న క్రికెట్ టెస్టు మూడవరోజు నేడు ఆట ముగింపు సమయానికి పాకిస్తాన్ రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 28 పరుగులు చేసింది.

అంతకుముందు ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 352 పరుగులకు ఆలౌట్ అయింది. అనగా, మొదటి ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ కన్నా 61 పరుగులు తక్కువ. స్కిప్పర్ ఆర్. బి. సిమ్సన్ 158 పరుగులు చేసి ఆస్ట్రేలియా జట్టుకు చేయూతనిచ్చారు. పి. జె. బర్గ్ 54 పరుగులు చేశారు.

పాకిస్తాన్ జట్టు ప్రతిభతో, చేస్తుగా ఆడిన పక్షంలో విజయం లభించే అవకాశాలు కానవస్తున్నాయి.

డిసెంబరు 2న పోప్ బొంబాయి రాక

వాటికన్ సిటి, అక్టోబర్ 27 (కాయిటర్)

బొంబాయిలో జరగనున్న సైద్ధాంతిక మహాసభలకు హాజరయే నిమిత్తం డిసెంబరు రెండవ తేదీ ఉదయం పోప్ పాల్ ఇక్కడ బయలుదేరుతారని వాటికన్ వర్గాలవారు తెలిపారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు ఆయన బొంబాయి చేరుకుంటారు తిరిగి 4వ తేదీన ఆయన రోమ్‌కు వెళతారు.

క్షయవ్యాధి నివారణకు కొత్త మందు

న్యూయార్క్, అక్టోబర్ 27 (పాక్)

క్షయవ్యాధిని నివారించే కొత్త మందుపై చికాగో నగరంలో ప్రయోగాలు జరుపుతున్నారు

ఈ మందును స్వచ్ఛంధ సంస్థల ద్వారా క్షామ రూములలో ప్రవేశపెడతారు పిల్లగాలిలో కలిసిన ఆ మందును పిల్లలు పీలుస్తారు

రాష్ట్రీనాల్గవ ప్రణాళిక పెట్టుబడి పెంచాలని వావిలాల సూచన

హైదరాబాదు అక్టోబరు 27 పిటిఐ

రాష్ట్రప్రభుత్వం తన చతుర్థ పంచవర్ష ప్రణాళికకొరకు పెటుబడి పెట్టతలచిన 7 వందల కోట్ల రూపాయలను వెయ్యి కోట్లకు పెంచవలసిన అవసరం మైతైనా వున్నదన్న అభిప్రాయాన్ని అసెంబ్లీలోని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నిన్న ఇక్కడ వ్యక్తం చేసారు

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి జాతీయ అభివృద్ధి మండలి సమావేశానికి హాజరయ్యేందుకు నిన్నసాయంత్రం ఢిల్లీ బయలుదేరడానికి ముందు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కలుసుకొని రాష్ట్రంలో చతుర్థ పంచవర్ష ప్రణాళిక కొరకు ఒక పెద్ద పథకాన్ని రూపొందించవలసిందని ఆయన సలహా కోరారు. కాగా వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా ప్రగతి ప్రధానపురోగమించడానికై పెక్కు పథకాలు రాష్ట్రంలో అమల పరచవలసిన అవసరమైతైనా వున్నదన్నారాయన

మహారాష్ట్ర ప్రభుత్వం తన చతుర్థ ప్రణాళిక కిమిత్తం వెయ్యికోట్లరూపాయలను పెటుబడి పెడుతున్నట్టుఆయన పేర్కొన్నారు.

పొందూరు ఉపఎన్నికలో నాలుగు నామినేషన్లు దాఖలు

హైదరాబాద్, అక్టోబర్ 27 ఎ ఎస్ ఎస్

శ్రీకాకుళంజిల్లా పొందూరు అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగనున్న ఉపఎన్నికలో పోటీచేయదానికి శ్రీ కాపేట వారాయణ (స్వతంత్ర) శ్రీ కొత్తపల్లి నరసింహారావు (కాంగ్రెస్) శ్రీ కొన్ను సింహాచలం (ఇండిపెండెంట్) తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

నామినేషన్ పత్రాలు [illegible] చేయడానికి ఆఖరు గడువుగా 24వ తేదీని నిర్ణయించడం జరిగింది నామినేషన్ పత్రాల పరిశీలన నిన్న పూర్తి అయినది. నామినేషన్ల ఉపసంహరణకు నుదిగడువు అక్టోబర్ 29వ తేదీ అయి వున్నది

పొందూరు నియోజకవర్గం నుండి అసెంబ్లీకి ఎన్నికైన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కొత్తపల్లి పున్నయ్య జిల్లా పెద్దన్న జడ్జిగా నియమితులైన కారణాన ఆయన తమ శాసనసభ సభ్యత్వానికి రాజీనామా యిచ్చినందున ఈ ఉపఎన్నిక జరుపవలసిన అవసర మేర్పడింది

గవర్నర్ల సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (యుఎన్ఐ)

నవంబర్ 2, 3 తేదీలలో జరగవలసిన గవర్నర్ల సమావేశాన్ని నవంబర్ 24, 25 తేదీలకు వాయిదా వేసినట్టు తెలుస్తోంది.

టిబెట్ ప్రజల ఆహార అలవాట్లు మార్చాలని చైనా ప్రయత్నం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27 (యు. ఎన్. ఐ)

టిబెట్ ప్రజల ఆహారపు అలవాట్లను మార్చువేయాలని చైనా పాలకులు ప్రయత్నిస్తున్నారు.

ఈ మేరకు గత కొద్దిరోజులనుండి వస్తున్న వార్తలు, నేటి ఉదయం పెకింగ్ రేడియో ప్రసారంలో ధృవపడ్డాయి.

టిబెట్ రాజధాని నగరం, లాసాలో రోజుకు 12 1/2 టన్నుల గోధుమలను ఇతర ఆహారపదార్థాలను పిండిచేయగల అత్యంత ఆధునిక పిండిమిల్లు నేటినుండి ఉత్పత్తి ప్రారంభించిందని లాసా రేడియో ప్రసారం చేసింది.

లాసా ప్రజలు ఎక్కువగా వరి, బార్లీ తింటారు. లాసా పరిసర ప్రాంతాలలో, వరి, బార్లీ, బంగాళాదుంప, చిక్కుళ్లు కూరగాయలు పండుతాయి. గోధుమలు పండవు.

కమ్యూనిస్టు చైనా మండి గోధుమలు దిగుమతి చేసి, టిబెట్ ప్రజలచేత తినిపించాలని చైనా పాలకుల ప్రయత్నం.

వరదబాధితుల సహాయార్థమై హైదరాబాదు రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ తృతీయ నాటకోత్సవాలు

నవంబరు 1, ఆదివారం. సా 6 30 గం సుప్రసిద్ధ సినీనటి కుమారి యల్ విజయలక్ష్మి మదలాసు

నృత్య ప్రదర్శనము.

రాత్రి 9-30 గం. 1964 ఆంధ్ర నాటక కళాపరిషత్తులో ప్రథమ బహుమతిపొందిన ఇంపెడీ పూరు ఆంధ్రా మెడికల్ ఎసోసియేషన్ వారి

మాట తప్పకు. (నాటకం)

నవంబరు 2, సోమవారం. సా. 6.30 సీతేంద్రాబాదు, విశ్వకళా నాట్య మండలి సమర్పణ

అపద్బాంధవులు. (నాటకం)

రాత్రి 9-30 గం. కూచిపూడి వెంకటరామ నాట్యమండలివారి

ఉషా పరిణయం

శ్రీ వేదాంతం సత్యనారాయణ శర్మగారితో నృత్య నాటకం

నవంబరు 4, బుధవారం. సా 6-30 గం. శ్రీకాకుళం నటరాజ కళా మండలి వారి

కాళరాత్రి (నాటకం)

సినీనటుడు రమణమూర్తి తదితరులు.

రాత్రి 9-30 గం విజయవాడ ఉదయలక్ష్మి నాట్య మండలి వారి

శ్రీకృష్ణతులాభారం.

జానపద నాటకం

నవంబరు 5 గురువారం సా 6-30 గం విజయవాడ [illegible]

మల్లె బంగారం (నాటకం)

శ్రీ జి. యస్. ఆర్. మూర్తి తదితరులు.

రాత్రి 9-30 గం. మదలాసు సినీనట గాయకులు మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, వల్లి రామమూర్తి, చదలవాడ కుటుంబరావు ఆదోనిలక్ష్మి తదితరులతో

చింతామణి (నాటకం)

టిక్కెట్లు. సీజన్: రూ. 100, 50, 25

డైలీ: రూ 25, 15

చింతామణి. విజయలక్ష్మి ప్రదర్శనలకు రూ. 5 2

ప్రతిరోజు ఒక్కొక్క ప్రదర్శనకు రూ. 2, 1

నిర్వహణ:

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం

సికింద్రాబాద్, ఫోన్: 84066

(P. Kuchi)

రేమన్ సర్కస్

జంటనగరాల ప్రజలను ఉర్రూత లూగిస్తోంది!

* పరోజ—మెజీషియన్లను వయితం తన అద్భుత ఫీట్లతో మంత్ర ముగ్ధుల్ని చేసిన పాప.
* సైకిలు మీద నిచ్చెనను బ్యాలెన్సు చేయడం
* మృత్యువుతో సమానమైన భయంకరమైన కేజీలో ఫీట్లు
* ఇంకా ఎన్నో అసమాన అయిటములు. మీరు చూస్తున్నంత సేపు చకితులవుతారు.

పెరేడ్ గ్రౌండ్స్, సికిందరాబాద్

రేట్లు: బాక్సు రు. 4-50, స్పెషల్ రు 3-37, 1-వ తరగతి రు 2-50, 2-వ తరగతి రు 1-50, గ్యాలరీ రు.0-80

7 సంవత్సరాలలోపు పిల్లలకు కన్సెషను వుంది. గ్యాలరీలో స్త్రీలకు ప్రత్యేక స్థలం గలదు.

రోజు 2 ఆటలు: 6-30, 9-30.

దీపక్ ప్యారడైజ్ హైదరాబాద్ సికింద్రాబాద్

భరణీ పిక్చర్స్

వివాహ బంధం

దర్శకుడు, నిర్మాత పి. రామకృష్ణ

సంగీత పర్యవేక్షణ భానుమతి

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్-వరంగల్

Printed by K. R. Pattabhiram, B.A for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: Z. R. Niranjanpal, L.M.E. Editor: Gora Sastry.